# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 25 - మార్చి - 2026 : పేజీలు 12


## సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వలనే ఆర్డీటీకీ ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్



➲ ఆ రోజు నుంచి మంత్రి లోకేష్ దీనిపై బలంగా నిలబడ్డారు

➲ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆనందం

➲ ఆర్డీటీ సంస్థకు ఎలాంటి ఆటంకాలు ఉండబోవన్న ఎమ్మెల్యే సునీత

**రాప్తాడు,మార్చి 24, మనంన్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి వలనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ జరిగిందని రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత అన్నా రు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కి ఆమోదం తెలపడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత 50ఏళ్లుగా ఆర్డీటీ సంస్థ జిల్లాలో అందిస్తున్న సేవలు

మిగతా 2లో

# పరారీలో పాలేగాళ్లు !?

(మనం ఎఫెక్ట్ )



**అనంతపురం, మార్చి 24 మనం న్యూస్:** అమాయకులను టార్గెట్. ఆ మోసానికి ఆ శాఖలోని కొందరు పోలీసులు తోడైతే ఏమైనా చేయొచ్చు అని భావించిన ఆ పాలేగాళ్ల పని అయిపోయింది. వంక పోరంబోకు భూముల్లో గుడిసెలు వేసి పేదలతో డబ్బులు వసూలు చేసే వారిని నమ్మి మోసపోవద్దు అంటూ రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల సునీత స్పష్టం చేశారు. మొన్నటి వరకు అనంతపురం రూరల్ పరిధిలోని పలు వంక పరివాహక ప్రాంతాల్లో గుడిసెలు వేసి పేదలను నమ్మించి వంచిస్తూ సొమ్ముచేసుకుంటున్న ఆ ప్రబుద్దులు ( పోరంబోకు పాలే గాళ్లు) మొన్నటి వరకు ప్రజా ప్రతినిధుల పేర్లను వాడేసి అటు అధికారులను ఇటు ప్రజలను ప్రలోభాల కుగురి చేశారు. అయితే వారి వక్రబుద్ది భూ వసూళ్లకు రాప్తాడు శాసనసభ్యురాలు చెక్ పెట్టినట్లు గానే కనబడుతుంది. గతంలోనే ఈవంక భూమి కబ్జాకోర్లపై సాక్షాత్తు ప్రస్తుత తహసీల్దార్, పలు పంచాయతీల కార్యదర్శులు

మిగతా 2లో



పాలేగాళ్ల పరేషాన్...!

❍ అధికారుల చర్యలే తరువాయి

❍ గుడిసెలు పోతే తిన్న సొమ్ము కక్కించేందుకు జనం సన్నద్ధం

❍ నమ్మి మోసపోవద్దు అంటూ స్పష్టం చేసిన ఎమ్మెల్యే సునీతమ్మ

❍ తిన్న సొమ్ము కక్కేందుకు ఆ కాకీలతో కాకావికలం

❍ ఇది వంక పోరంబోకు భూముల్లో వసూళ్ల దందా వ్యవహారం



పాలేగాళ్లు!

# ఎఫ్ఎన్ఓలను తప్పించి ఎంక్వయిరీ..!



నిర్మలాబాయి డ్యూటీల దందా..!



లత సిస్టర్...మాస్టర్ ప్లాన్..!

**మనం ఎఫెక్ట్**

✦ నేడు ధన్వంతరి హాల్లో నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మలభాయ్ అక్రమాలపై విచారణ

✦ విచారణకు హాజరుకావాలని జి.జి.హెచ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హెడ్ నర్సులు, స్టాఫ్ నర్స్‌లకు మాత్రం నోటీసులు

✦ బాధితుల్లో ఎక్కువ శాతం ఎఫ్ఎన్ఓలె

✦ ఎంక్వయిరీకి పిలుపు అందని ఎఫ్.ఎన్.ఓలు

✦ గ్రేడ్ 2 నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ నిర్మల బాయి అక్రమాలు బయటపడకుండా పకడ్బందీ స్కెచ్

✦ డ్యూటీల దందాలో పాత్రధారులుగా సూపర్ స్పెషాలిటీ హెడ్‌నర్స్ సైరాబాను, జి.జి.హెచ్ సెక్యూరిటీ స్వరూప

**అనంతపురం మార్చి 24 మనంన్యూస్ :** అనంతపురం సర్వజన ఆస్పత్రి గ్రేడ్ 2 నర్సింగ్ సూపరెంట్ నిర్మల బాయ్ డ్యూటీల దందా, ముడుపుల బాగోతంపై మంగళవారం త్రిసభ్య కమిటీ స్థానిక ధన్వంతరి హాల్లో విచారణ చేయనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. ముడుపుల బాగోతంలో బాధితులు ఎక్కువ శాతం ఎఫ్.ఎన్. ఓ లు ఉండగా విచారణకు ఎఫ్ ఎన్ ఓ లను పిలవకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హెడ్ నర్స్‌సైరాబానూ,జిజిహెచ్ సెక్యూరిటీ స్వరూప ఎఫ్ఎన్ఓల నుంచి, నర్సుల నుంచి నగదు మరియు ఫోన్ పేలద్వారాముడుపులు వసూలు చేసి నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ నిర్మల బాయికి చేర్చినట్లు ఆసుపత్రి వర్గాల్లో చర్చ జరుగు తోంది. మామూళ్ల కోసం నర్సింగ్ సూపరింటెండెంట్ నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్న అనేక మంది ఎఫ్ ఎన్ ఓ లు విచారణలో వాస్తవాలను చెప్పడానికి సిద్ధంగా ఉండడంతోనే పథకం ప్రకారం వారిని విచారణకు హాజరు కాకుండా తప్పించారనే చర్చ కూడా ఆసుపత్రిలో జరుగుతోంది. విచా రణకు హాజరు కావాల్సిందిగా జిజిహెచ్, సూపర్ స్పెషాలిటీ స్టాఫ్ నర్స్ లకు, హెడ్నర్సులకు మాత్రం సర్కులర్ పంపడం ఎఫ్ ఎన్ ఓలను విచారణకు తప్పించడమే అనే భావన వ్యక్తం అవుతోంది. ఆస్పత్రి గ్రేడ్ టు నర్సింగ్ సూపర్ ఇంటెం డెంట్ నిర్మల బాయ్ అక్రమాల్లో ఉన్నతాధికారులకు వాటాలు ఉండడంతోనే విచారణను నీరుకార్చే స్కెచ్ వేశారని విమర్శలు వస్తున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వ చొరవతో అనంతపురం గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపిరి



▪ ఆర్.డి.టితో లక్షలాది పేదలకు ఊరట

▪ పేదల జీవితాల్లో మళ్లీ వెలుగు

▪ ఎఫ్‌సిఆర్ఎ అనుమతుల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

▪ సీఎం నారా చంద్రబాబు నాయుడు చొరవతో అనంతపురానికి ఊరట

▪ కార్యకలాపాలకు మళ్లీ మార్గం సుగమం

▪ ప్రజల పక్షాన నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం

▪ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం మార్చి 24 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలో లక్షలాది పేద కుటుంబాల జీవితాలకు ఆధారంగానిలిచిన రూరల్ డెవ లప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) సంబంధి ంచిన సమస్యలు పూర్తిగా పరిష్కారమవడంపట్ల

మిగతా 2లో

## అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలి



☞ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ☞ జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం,కలెక్టరేట్ మార్చి 24 మనంన్యూస్ :** డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వ యంతో కలిసి పనిచేయాలని, జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశిం చారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గం జాయినియంత్రణ చర్యలు అవగా హన కార్యక్రమాల సమీక్షకు సంబం ధించి ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, నకార్డ్ ) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో డీ-అడిక్షన్ సెంటర్‌కు సంబంధించి మెడికల్ ఆఫీసర్ మరియు స్టాఫ్ ఖాళీలు ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయినప్పటికీ నియామకాలు జరగలేదని, ఈ ప్రక్రియను 3 రోజుల్లో పూర్తి చేయాలని, డీ-అడిక్షన్ సెంటర్ పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. ప్రిజన్ వార్డ్ కు అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. విద్యార్థులకు అక్ర మంగా టొబాకో ఉత్పత్తులు సరఫరా చేస్తున్న వారిపై టాక్స్, ఫుడ్ సేఫ్టీ, పోలీస్, ఈగల్ ఇతర శాఖలు కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. కర్ణాటక సరిహద్దు మండలాల్లో కొంతమంది పశువుల ఆరోగ్య కారణాల పేరుతో గంజాయి మొక్క లను సాగు చేస్తున్నట్లు గుర్తించడం జరగగా, వ్యవసాయ శాఖ మరియు స్థానిక పోలీసులు కలిసి చట్టం

మిగతా 2లో



# సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వలనే ఆర్డీటీకీ ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్

వెలకట్ట లేనవన్నారు. వేలాది మంది పేదల జీవితాల్ని మార్చిన సంస్థ ఆర్డీటీ అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయం, క్రీడల్లో వారు చేసిన సేవలు ప్రభుత్వంతో సమానంగా ఉన్నాయన్నారు. అలాంటి సంస్థకు గత ప్రభుత్వ హయాం నుంచి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇది తమ దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను కలిసి పరిస్థితి వివరించామన్నారు. జిల్లా ఎమ్మెల్యేలంతా ఢిల్లీకి వెళ్లగా అక్కడ ప్రత్యేకంగా ఒక ఎంపీని నియమించి.. ఆర్డీటీ ఫైల్ ను ముందుకు కదిలేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారన్నారు. ఆ తర్వాత మంత్రి నారా లోకేష్ కూడా దీనిపై బలంగా నిలబడ్డారన్నారు. తాము ఆయన దృష్టికి సమస్య తీసుకెళ్లినప్పుడు మీరంతా ధైర్యంగా ఉండాలని.. కచ్చితంగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ తీసుకొస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన పలుసార్లు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాను కలిసి పరిస్థితిని వివరించారన్నారు. ఇప్పుడు రెన్యూవల్ గా అనుమతులు రావడంతో జిల్లా ప్రజల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. దీని కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో ఆర్డీటీ సంస్థకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# పరారీలో పాలేగాళ్లు !?


పాలేగాళ్ల పరేషాన్ !

పలు స్టేషన్లలో ఫిర్యాదు చేసిన ఆ స్టేషన్ల పోలీసు అధికారులు కేవలం రాజకీయ సాకు చూపి వెనకేసుకొచ్చిన పరిస్థితులు కోకొల్లలు. అయితే ఇక ఆ ఆటలు సాగవు అన్నట్లుగా స్థానిక నియోజకవర్గపు ప్రజా ప్రతినిధి ఏకంగా మీడియాకు తెలియజేశారు. వంక పోరంబోకు భూముల్లో వేసిన కొట్టాలకు తమకు ఎలాంటి సంబంధం లేదని, ఎవరైనా తమ పేర్లు వాడుకొని వేసిన అట్టివారిని నమ్మవద్దని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా భూములు లేని పేదవారు రెవెన్యూవారికిదరఖాస్తుచేసుకొని నిజాయితీ గానే తమ హక్కులను సాధించుకోవాలని స్పష్టంగా తెలియజేశారు. బాధ్యతగా తాము తెలియజేసినప్పటికీ వంకా పోరంబోకు ప్రభుత్వభూములు ఆక్రమణదారులు చెప్పి నట్లుగా నడుచుకుంటే తాము ఏ మాత్రం బాధ్యత వహించమని రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ మీడియా ముఖం గానే పేద ప్రజలకుతెలియ జేశారు.అయితేఇది జీర్ణించుకోలేని కొందరు పేదల మాటునా గుడిసెలు వేసిన ప్రభుత్వ భూమీ ఆక్రమణదారుల పరిస్థితి ముందునోయి వెనక గొయ్యి అన్నట్లుగా ఏం చేయాలో పాలు పోక తిన్న సొమ్ము ఎలా కక్కాలో తెలియక పరారీతో అజ్ఞాతంలోకి వెళ్లేందుకు కొందరు అస్మధీయపోలీసులతో మంతనాలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.


వంక పోరంబోకు భూముల్లో.. పాలేగాళ్లు !

## ఆర్డిటీ సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ హర్షదాయకం

సాకే రామాంజనేయులు



**నార్పల మార్చ్ 24 మనంన్యూస్ :** ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఎఫ్ సిఆర్ఏ పున రుద్ధరించడం హర్షదాయక మని సిద్ధరాచర్ల సర్పంచ్ సాకే రామాంజ నేయులు హర్షం వ్యక్తం చేశారు. ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణ కోసం ప్రజా ప్రతినిధుల కృషి ఫలితంగా కేంద్రం ఎఫ్‌సిఆర్ఏ పున రుద్ధరిం చిందని తెలిపారు. ఎఫ్‌సి ఆర్ఏ కోసం కృషి చేసిన ప్రజా ప్రతి నిధులందరికీ సాకే రామాంజనేయులు కృతజ్ఞతలు తెలి పారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో లక్షలాదిమంది పేద కుటుంబాలకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా వారి ఉన్నతికి కృషి చేస్తున్న ఆర్టీసీ సంస్థ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్ డి టి సంస్థ అధినేత మంచూ ఫెర్రర్ మరిన్ని సంక్షేమ పథకాలతో పేదల ఉన్నతికి కృషి చేయాలని సిద్ధరాచర్ల సర్పంచ్ సాకే రామాంజనేయులు కోరారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలి

మొదటిపేజీ తరువాయి...

యొక్క తీవ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇలాంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖలు తమ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సమయంలో ఈగల్ టీమ్ మరియు పోలీస్ శాఖను కూడా కలుపుకొని, నార్కోటిక్స్ అంశాలు నకార్డ్ సమావేశం ప్రాముఖ్యతపై వివరించి, కఠిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. అన్ని విద్యాసంస్థల్లో కేవలం ప్రసంగాలు మాత్రమే కాకుండా డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ వంటి కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహించాలని డిఈఓ విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశాలు జారీ చేశారు. నశా ముక్త్ భారత్ కార్యక్రమాలను చేపట్టాలని, ప్రతి హాస్టల్ లలో డ్రగ్స్ మరియు గంజాయిపై అవగహన కల్పించాలని, పోస్టర్ లను ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలల్లో నోడల్ అధికారిని నియమించాలని, ప్రతి పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఏదైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉన్నచో పోలీస్ శాఖకు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. డ్రగ్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి, ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ అక్రమ విక్రయాలను పూర్తిగా నియంత్రించేందుకు, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్‌లైన్ ద్వారా అక్రమంగా ఎన్ ఆర్ ఎక్స్ మెడిసిన్స్ ఆర్డర్ చేసి విక్రయిస్తున్న మెడికల్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ముట్టుకోరు" అని ఐజిపి చెప్పిన విషయాన్ని తెలియజేశారు. అన్ని శాఖలు సమన్వయంతో అనంతపురం జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలన్నారు. గ్రామాల్లో గంజాయి సాగుపై కింది స్థాయి అధికారులకు, ఫారెస్ట్ బీట్ అధికారులకు, ఈగల్ అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 పై అవగాహన మరింత పెంచాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, జిల్లా క్రైమ్ రికార్డు బ్యూరో (డిసిఆర్బి) సిఐ వలిభాష, జిల్లాఅటవీఅధికారి శివరాం, గుంతకల్లు రైల్వే ఎస్పి వెంకటేశులు, ఎక్సైజ్ ఏఈఎస్ రేవతి, ఎపిఎస్ఆర్టిసిడిఎంశ్రీకాంత్,డివిఈఓ గురువయ్యశెట్టి, జిజిహెచ్ సూపరిం టెండెంట్ మల్లీశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిసి వీర్రాజు, ఇంటెలిజెన్స్ బ్యూరో డిఎస్పీ రాజగోపాలన్, జిల్లా సిరికల్చర్ ఏడిఎస్ విజయ్ కుమార్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డ్రగ్స్ ఎడి ఓ.వి.కుమార్ రెడ్డి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఈగల్ సెల్ అధికారి హనుమంతు, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ చొరవతో అనంతపురం గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపిరి

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. కరువు, పేదరికం, వెనుకబడిన పరిస్థితుల్లో జీవిస్తున్న అనంతపురం ప్రజలకు ఆర్డిటి అనేది ఒక ఆశాకిరణం అని ఎంపీ అభివర్ణించారు. దశాబ్దాలుగా ఈ సంస్థ విద్య, వైద్యం, ఉపాధి, మహిళా సాధికారత రంగాల్లో వేలాది గ్రామాలకు సేవలు అందిస్తూ లక్షలాది కుటుంబాలకు బలంగా నిలిచిందని కొనియాడారు. అయితే విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్ సి ఆర్ ఏ) అనుమతుల్లో ఏర్పడిన అడ్డంకులు, విదేశీ నిధుల ప్రవాహంలో వచ్చిన అంతరాయం కారణంగా ఈ సంస్థ కార్యకలాపాలు మందగించి, గ్రామీణ అభివృద్ధి పనులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల అనేక పేద కుటుంబాల్లో అనిశ్చితి, ఆందోళన నెలకొన్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మరియు ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు, శాసనసభ్యులు కేంద్ర ప్రభుత్వంతో అనేక చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి విశేష కృషి చేశారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, అనంతపురం ప్రజల ఆవేదనను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధుల సమన్వయంతో జరిగిన నిరంతర ప్రయత్నాలు ఫలించి, కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అన్ని అడ్డంకులను తొలగించడం ద్వారా ఆర్డిటి కార్యకలాపాలకు మళ్లీమార్గం సుగమంఅయింది. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలగే సహకరించిన ఎన్డీఏ కూటమి లోక్‌సభ మరియు రాజ్యసభ సభ్యులకు అనంతపురం ప్రజల తరఫున అంబికా లక్ష్మీనారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపారు. ఈఆర్డీటీసమస్యపరిష్కరానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియమింపబడిన కమిటీ లోని తన తోటి కమిటీ సభ్యులు సానా సతీష్ కి,టీడీపీ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలుకి అంబికా లక్ష్మీనారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమన్వయ సహకారం తో ఈ సమస్య త్వరితగతిన పరిష్కారం పొందింది. జిల్లా ప్రజల ఆకాంక్ష నిర్వహిందన్నారు. ఈ నిర్ణయం కేవలం ఒక సంస్థ పునరుద్ధరణ మాత్రమే కాదు, ఇది అనంతపురం జిల్లాలోని లక్షలాది పేద ప్రజల జీవితాల్లో మళ్లీ ఆశలు నింపిన చారిత్రాత్మక నిర్ణయం. ఇకపై ఆర్డిటి సేవలు మరింత వేగంగా కొనసాగి, గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపిరి పోస్తాయని, అనంతపురం అభివృద్ధికి ఇది ఒక కీలక మలుపుగా నిలుస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 24 మనంన్యూస్ :** రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే గుర్తించిన 23 చోట్ల పెయిడ్ పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని, వెంటనే పనులు మొదలుపెట్టి త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. రాప్తాడు వద్ద రైల్వే బ్రిడ్జి పూర్తి కావడం జరగగా, ఈనాడు కార్యాలయం నుంచి కందుకూరుకు వెళ్లే రోడ్ లో రైల్వే బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, స్పీడ్ బ్రేకర్లను, అండర్ పాస్ ను, సూచిక బోర్డులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఎన్.హెచ్ 42 నుంచి రాప్తాడు వద్దనున్న ఎన్.హెచ్ 44 జాతీయ రహదారికి వెళ్లే చోట, ఎన్.హెచ్44 రహదారి నుంచి అమరావతి హైవేకి వెళ్లే చోట ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయా చోట్ల ఆర్.అండ్.బి, పోలీస్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలన్నారు. జిల్లాలో 41 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరగగా, అక్కడ ప్రమాదాలు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని తపోవనం వద్ద వాహనాలు ఆపేందుకు వీలుగా స్థలాన్ని లెవెల్ చేయించాలన్నారు.

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

నగరంలో ఎక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చూడాలని, ఇప్పటికే ఉన్న వాటికి తొలగించాలన్నారు. నగరంలో కొన్ని రోడ్లలో రోడ్డు వెడల్పును మార్క్ చేసుకుని దాని ప్రకారం ఒకే విధంగా రోడ్డు ఉండేలా ఆక్రమణలను తొలగించాలని, లేకుంటే చర్యలుతీసుకుంటామన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ల వద్ద సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలనిఆదేశించారు. జిల్లాలోరోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ సకాలంలోచేయడంలేదని,ప్రమాదాలు జరిగినప్పుడుసంబంధితశాఖలఅధికారులు కలిసికట్టుగా వెళ్లి సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, పిడి నేషనల్ హైవే తరుణ్, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, ఐరాడ్ జిల్లా మేనేజర్ నాయక్, ఆయాశాఖలఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ పునరుద్ధరణ అభినందనీయం

■ ఇది నిరుపేదల పోరాటం ఫలితంగానే ఘన విజయం ■ కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి

**మడకశిర,మార్చి 24,మనంన్యూస్:** కరువు కాటకాలకు నిలయమైన ఉమ్మడి అనంతపురము జిల్లా పేద ప్రజలు పట్ల కల్పతరువుగా నిలుస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి) స్వచ్ఛంద సేవా సంస్థకు సిఎఫ్ఆర్‌ఏ రెన్యూవల్ ను పున వృద్ధరించడం అభినందించ దగ్గ విషయ మని, ఇది ఉమ్మడి అనంతపురము జిల్లాకు చెందిన నిరుపేదల ఘన విజయమని మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి తమ హర్షం వ్యక్తం చేసారు.ఎక్స్ సోషల్ మీడియా వేదికగా అయన ఆర్‌డిటి స్వచ్ఛద సేవా నిర్వాహకులు మాంచ్ పెర్రర్‌కు అయన శు



భాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్య, వైద్య,తదితర సామాజిక సేవలతో పాటు రైతులకు పండ్ల తోటలు పెంపకం,డ్రిప్ సౌకర్యం,ఇళ్ళు లేని అతినిరుపేదలకు ఆర్‌డిటి ఇళ్ల నిర్మాణం,దివ్యాంగుకు అన్ని విధాలుగా చేయూత నందిస్తూనిరుపేదలకుకొండంతఅండగా నిలుస్తున్న ఆర్‌డిటికి కేంద్రప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయక పోవడంతో ఉమ్మడి అనంత పురము జిల్లాలో ప్రజా ఉద్యమం చేపట్టి వివిధ రకాలుగా నిరసనలు,ఆందోళనలు,ధర్నాలు,తదితర విధాలు గా నిరసన కార్యక్రమాలను నిర్వహించిన విషయం తెల్సిందేనన్నారు.అదేవిదంగా అనంత పురము మాజీ ఎంపి తలారి రంగయ్య ఆర్‌డిటి కోసం పాదయాత్ర నిర్వహించిన విషయం తెల్సిందే నన్నారు.ఏది ఏమైనను కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ కు అనుమతి ఇవ్వడంమంచిశుభపరిణామమని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరా రెడ్డి తెలిపారు.

# రసాయన కాలుష్యంతో త్రాగునీరుయొక్క ప్రతికూల ప్రభావాలు



■ త్రాగునీటి నాణ్యత పట్ల ఎఫ్‌టికె శిక్షణ ■ ఎంపీడీఓ రామారావు

**అమరాపురం,మార్చి 24,మనం న్యూస్:** రసాయన కాలుష్యంతో త్రాగునీరుయొక్క ప్రతి కూల ప్రభావాలు మనుషులను అనారోగ్యంపాలు చేస్తుందని ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు మంగళవారం త్రాగునీరు నాణ్యత పట్ల ఎఫ్‌టికె శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఆర్ డబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ మనోహర్,సిబ్బంది రాఘవేంద్ర తదితరులు కలసి తాగునీరు నాణ్యతపై పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఎం పీడీఓ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం రాష్ట్ర నీరు పారిశుధ్య మిషన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, సచివా లయ సిబ్బందికి తాగు నీరు నాణ్యతపై శిక్షణనిస్తూ అవగాహన కల్పించనున్నట్లు అయన తెలిపారు. కలుషితమైన నీరు – ఆరోగ్య ప్రభావాలు పట్ల ప్రజల్లో చైతన్యం తీసు కొచ్చేదిశగా అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు.తాగునీటి పరీక్షల్లో పి ఎచ్, అల్కాలినీటి ,హార్డ్నెస్, క్లోరైడ్, ఫ్లోరైడ్,నైట్రేడ్,ఐరన్,రెసిడ్యూయల్ క్లోరీస్ 8రకాల పరీక్షలు నిర్వహించాలని ఎంపీడీఓ పలు సూచ నలు, సలహాలు నిచ్చారు.ఏది ఏమైనను తాగు నీరు నాణ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిం చాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరాపురం,తమ్మడేపల్లి పంచాయతీ కార్యదర్శి యోగానంద, నిద్రగట్ట,హేమావతి పంచాయతీ కార్యదర్శి ఈరన్న,మండలంలోని సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డీటీకి కష్టం వస్తే.. అది జిల్లా ప్రజలకు కష్టం వచ్చినట్టే

■ ఈ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి రానివ్వం ■ ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై శ్రీరామ్ హర్షం ■ మంత్రి నారా లోకేష్ అలుపెరగని కృషి వలనే సాధ్యం



**ధర్మవరం అర్బన్ మార్చి 24 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాకు జీవనాడి లాంటి ఆర్డీటీకి కష్టం వస్తే.. ప్రజలకు కష్టం వచ్చినట్టేనని.. దానిని ఈ ప్రభుత్వం రానివ్వదని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా సంస్థ నిర్వహణపై చాలా మందికి ఆందోళన ఉండేదని.. కానీ వాటన్నింటినీ కేంద్ర ప్రభుత్వం తొలగించిం దన్నారు. ఇది జిల్లా ప్రజలకు ఒక పండుగ లాంటి రోజన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి వలనే సాధ్యమైంద న్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ ఆగినప్పుడు తాము ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీ సుకెళ్లినప్పుడువారుఈప్రాంతప్రజలకంటే ఎక్కువగా ఆలోచించారన్నారు. ఇది వారి బాధ్యతగా.. ఆర్డీటీ అంటే అభిమానంతో సమస్యను పరిష్కరించేలా చొరవ చూపారన్నారు. ఢిల్లీలో మన ఎంపీలతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి అడ్డంకుల్ని తొలగిస్తూ వచ్చారన్నారు. ప్రధానమంత్రి మోదీ, హోం మంత్రి అమిత్ షాను కలిసి సమస్యను వివరించి ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ సాధించారన్నారు. 1970కాలం నుంచి ఫాదర్ ఫెర్రర్ జిల్లా ప్రజలకు అందించినసేవల గురించిప్రత్యేకంగా చెప్పుకో వాల్సినఅవసరం ఉందన్నారు. విద్య, వైద్యం, క్రీడలు, వ్యవసాయం, గృహ నిర్మాణంలో లక్షల మందికి సాయం చేశారన్నారు. ఓ విధంగా ఇది జిల్లాకు జీవనాడిగా మారిందన్నారు. అలాంటి సంస్థకు కష్టం వస్తే... ఈ ప్రభుత్వం కూడా అలానే స్పందించిందన్నారు. అనేక ప్రయత్నాల తర్వాత ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కావడం పట్ల జిల్లా ప్రజలంతాహర్షంవ్యక్తంచేస్తున్నారన్నారు. ఇందులో మరీముఖ్యంగా మంత్రి నారాలోకేష్ కు కృతజ్ఞతలు చెప్పాల్సినరోజన్నారు. ఇక పై కూడా ఆర్డీటీ సేవల్ని విస్తృతంచేస్తూ.. జిల్లా ప్రగతిలో భాగస్వామ్యం చేసే విధంగాప్రభుత్వంపని చేస్తుందని శ్రీరామ్ అన్నారు.



# ప్రత్తి పంట రైతులకు దిగుబడి పై అవగాహన

**పెద్దవడుగూరు మార్చి 24 మనం న్యూస్ :** ఆత్మావారి సౌజన్యంతో మంగళవారం. పెద్దవడు గూరు మండల కేంద్రంలో గుత్తి ఏడిఏ శ్రీ యం.వెంకటరాముడు ఆధ్వర్యంలో రైతులకు పత్తి పంట మీద అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి. కె.వి.కె రెడ్డి పల్లె శాస్త్రవేత్త. కిషోర్ కుమార్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా. ఏడిఏ వెంకట రాముడుమాట్లాడుతూ. రాబోయే ఖరీఫ్ కాలంనకు .అనుగుణంగా ముందస్తు ప్రణాళికలో భాగంగా . రైతులను ఉద్దేశించి ప్రసంగించారు ఖరీఫ్. సీజన్లో పత్తి పంట సాగు చేసే రైతులు సర్టిఫికెట్ సీడ్ వేసుకోవాలని ఖరీఫ్ సీజన్ ముందుగా భూసార పరీక్షలు చేయించుకోవాలని అని తెలిపారు, భూసార పరీక్షలు అనుగుణంగా ఎరువులు,పురుగు మందులువాడాలిఅని ఇన్సూరెన్స్ పంటలు అయిన టువంటి వేరుశనగ,పత్తి, కంది,జొన్న వంటి పంటలకు ఖరీఫ్ సీజన్లో రైతులు పంట నమోదు చేసుకోవాలని. .రైతులకు ఖరీఫ్ సీజన్లో కావలసిన ఎరువులు కూడా ఆయా రైతూసేవా.కేంద్రంలో అందుబాటులో ఉంచుతాం అని తెలియచేశారు. ప్రతి రైతు వాతావరణం అనుకూల పరిస్థితులకు. అనుగుణంగా పంట సాగు చేసుకోవాలని అలాగే ప్రతి రైతు పంట మార్పిడి చేసుకోవాలని పంటలకు రైతుఅనుగుణంగా పంటకు.ఎంత మోతాదులో ఎరువులు,పురుగుమందులు.వాడాలో అంతే మోతా



దులో వేసిన పంటలకు వేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ.బి.మునికృష్ణ, శ్రీమతి మల్లీశ్వరి ప్రధాన శాస్త్రవేత్త అలాగే.ఆత్మా పీడీ , ఏఈఓ సునీత, ఎంపీఈఓలు, శిరీష,అపర్ణ,అరుణ,అర్చన,మానస,మౌనిక పెద్దవ డుగూరు గ్రామ రైతులు తదితరులు.పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ తుమ్మల మారమ్మ హారతిమహోత్సవం

– దేవస్థానం ప్రధాన పూజారప్ప తిప్పేస్వామి



**గుడిబండ,మార్చి 24,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ గ్రామ దేవత శ్రీ తుమ్మల మారమ్మ హారతి మహోత్సవంను మంగళవారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో నిర్వహించిన్నట్లు దేవస్థానం ప్రధాన పూజారప్ప తిప్పేస్వామి తెలిపారు.ఉదయం అమ్మవారికివివిధఅభిషేకములు, కుంకు మర్చనలుజరిపి,ప్రత్యేకఅలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి నిచ్చిభక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. అమ్మ వారు తమ కోర్కెలను తీర్చిన సందర్భంగా భక్తులు హారతులతో దేవా లయంచుట్టూప్రదక్షిణలుచేసితమమొక్కుబడులు తీర్చుకున్నారు. అదేవిదంగా అమ్మవారిసన్నిదానంలో తమమొక్కుబడిలో భాగంగా భక్తులకు అన్న ప్రసాదం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక,ఉమ్మడి అనంతపురము జిల్లా,కర్నాటకలోనివివిధ ప్రాంతాలనుంచి భక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.



# మీ సేవా కేంద్రంలో బియ్యం కార్డు సేవలను సద్వినియోగం చేసుకోండి



– తహసీల్దార్ శ్రీధర్

**గుడిబండ,మార్చి 24,మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన మీ సేవా కేంద్రశీలో బియ్యం కార్డుల సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తహసీల్దార్ శ్రీధర్ తెలిపారు.తన కార్యాలయంలో అయన మాట్లాడుతూ బియ్యం కార్డులకు సంబంధించి అన్ని సేవలను అందించనున్న నేపథ్యంలో అవసరం ఉన్న ప్రతి ఒక్కరు మీ సేవా కేంద్రంనకు వెళ్లి కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకోవడం,చిరునామ మార్పు,చేర్పులు,మార్పులు చేసుకునేందుకు ప్రభుత్వం మీ సేవా కేంద్రశీ ద్వారా అవకాశం కల్పించినందున యావన్మశీది ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాల్సిందిగా తహసీల్దార్ శ్రీధర్ కోరారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ధర్మవరం అర్బన్ మార్చ్ 24, మనంన్యూస్ :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్వో భాగ్యలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వఆసుపత్రిలో ప్రపంచ శ్రేయదినోత్సవవేడుకలను ఘనంగా నిర్వహిం చు కున్నారు. ఈ సందర్భంగా ప్రజల అవగాహన కొరకు పట్టణములో పలుచోట్ల ర్యాలీనిర్వహించారు. తదుపరి వారు మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ నుంచి కూడా క్షయ వ్యాధి అనుమానితులను ప్రభుత్వ ఆసుపత్రికి మందులకొరకు పంపాలని, క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు కూడా పంపవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ప్రతి క్షయ వ్యాధి పేషెంట్ కూడా మందులను సకాలంలో వాడుకొని వ్యాధిని నయం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎవరైనా రెండు వారాలకు మించి తగ్గు ఉన్నట్లయితే సాయంత్రం పూట జ్వరం రావడం ,బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం ఇలాంటివన్నీ క్షయ వ్యాధి లక్షణాలు అని తెలిపారు. అలాంటప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నజీర్, అర్బన్ సెంటర్ వైద్యులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సురేష్ నాయక్ తో పాటు అర్బన్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాలు, సివోలు, ఐసిటిసి విభాగం వారు, ఎన్జీవో సంస్థలుపాల్గొన్నారు.



# ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ...



**ధర్మవరం అర్బన్ మార్చి 24, మనం న్యూస్ :** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రాజకీయ చాణుక్యం, దూరదృష్టి, మరియు కేంద్ర-రాష్ట్ర నాయకత్వంతో ఉన్న సమన్వయం ఫలితంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఒక మహత్తరమైన శుభవార్త లభించింది. రాయలసీమ ప్రాంతంలో గత 55 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య, విద్య, ఉపాధి, మహిళా సాధికారత రంగాల్లో అప్రతిహత సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ పునరుద్ధరణ నేడు విజయవంతంగా జరిగింది. ఈ పునరుద్ధరణ వెనుక మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతర శ్రమ, కృషి, మరియు పట్టుదల ప్రధాన కారణంగా నిలిచాయి. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతో ఉన్న సాన్నిహిత్యాన్నిసమర్థంగా వినియోగించు కుంటూ, ఆర్డీటీ సంస్థకు సంబంధించిన ఎఫ్‌సీ ఆర్ఏ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో మంచో ఫెర్రర్‌కి ఇచ్చిన హామీ మేరకు,ఆహామీనినెరవేర్చేదిశగామంత్రి సత్యకు మార్ యాదవ్ పలుమార్లు ఢిల్లీకి వెళ్లి, కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు. ముఖ్యంగా కేంద్ర హోంశాఖతో సమన్వయం కొనసాగిస్తూ, సమస్య పరిష్కారానికి అహర్నిశలు శ్రమించారు. ఆ కృషి ఫలితంగా నేడు ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ సాధ్యమైంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఆర్డీటీ వంటి ప్రజాసేవా సంస్థలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం కాని స్థితిలో ఉండగా, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టమవుతోంది. పేద ప్రజలకు సేవలు అందిస్తున్న సంస్థలకు అండగా నిలుస్తూ,వాటిఅభివృద్ధికితోడ్పడటంప్రస్తుత ప్రభుత్వ లక్ష్యంగా నిలిచింది. రాయలసీమ గడ్డపై ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలు లక్షలాది నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయి. ఇప్పుడు ఎఫ్‌సీ ఆర్ఏ పునరుద్ధరణతో ఆ సేవలు మరింత విస్తరించనున్నాయి.ఇదిఉమ్మడిఅనంతపురం జిల్లా అభివృద్ధికి, ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమానికి కీలక మైలురాయిగానిలుస్తుంది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ఆర్డీటీ సంస్థ ప్రతినిధులు మంత్రి సత్య కుమార్‌యాదవ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

- మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక కృషికి ఫలితం
- ఎన్నికల సమయంలో ఆర్డీటీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మంత్రి
- 55 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు మళ్లీ ఊపిరి పోసిన సత్యకుమార్ యాదవ్ కృషి



## యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**ధర్మవరం అర్బన్ మార్చి 24, మనంన్యూస్** : 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా తమ ఓటు హక్కు నమోదు పూర్తి చేసుకోవాలని డివిజన్ పరిపాలన అధికారిని ఖతిజున్ కుబ్రా తెలిపారు. పట్టణం లోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మారం రూరల్ ప్రాంతాలలోని మొత్తం ఓటర్ల వివరాలను పరిపాలన అధికారిని ఖతిజున్ కుబ్రా తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గంలో 2,47,849 మంది ఓటర్లు కలరని, ఇందులో పురుషులు 1,22,619 మంది, మహిళలు 1,25,209 మంది, ఇతరులు 21 మంది కలర్ అని తెలిపారు. తదుపరి ఓటర్ల జాబితాలో కొత్త నమోదును, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక తాసిల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్, ఎలక్షన్స్ సీనియర్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వారపు సంత వేలం రూ.61.30 లక్షలు



**ధర్మవరం అర్బన్ మార్చ్ 24 మనంన్యూస్** : ధర్మవరం పట్టణంలోని వారపు సంత రూ 61. 30 లక్షలు వేలం పాడినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. మంగళవారం కార్యాలయంలో వారపు మార్కెట్, జంతువాదశాలకు 2026-27 సంవత్సరమునకు అనగా ఏప్రిల్ 2026 సంవత్సరము నుండి 2027 సంవత్సరం 31వ తేదీ వరకు రుసుములు వసూలు చేసుకొనుటకు ఈ వేలంపాటను నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ వేలంపాటలో దినవారపు మార్కెట్లో బాల పద్మావతమ్మ రూ.61,30,000, జంతు వలసలకు పి. పార్వతమ్మ రూ.1,28,000 అధికంగా పాడి వేలంపాటను కైవసం చేసుకున్నారు. గత సంవత్సరం దినవారపు మార్కెట్ రూ.60,60,000 కాగా జంతు వధసాల రూ.1,21,000 కలదని తెలిపారు. ఈ సంవత్సరం వేలంపాటలో పురపాలక సంఘ కార్యాలయమునకు రూ.1,37,000 అధికంగా రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఆర్ఐ రవికుమార్, సాయి ప్రసాద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఎదుగుదలకు చేయూత

### మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ చౌదరి

**రాప్తాడు, మార్చి 24, మనంన్యూస్:** అనంతపురం ఉమ్మడి జిల్లాలలో నిరుపేదల ఎదుగుదలకు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తుందని రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో చైర్మన్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేశారన్నారు. ఆర్డిటి సంస్థకు నిధులు మంజూరు అయితే అనంత జిల్లాలలో పేదలకు మరిన్ని సౌకర్యాలు కల్పనతో పాటు, విద్య,వైద్యం, ఆరోగ్యం పై రెట్టింపు సౌకర్యాలు కలుగుతాయని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కృష్ణయ్య, కమిటీ సభ్యులు చెన్నకేశవ, బాలానాయక్, సాలమ్మ, నాగలక్ష్మి, లక్ష్మి నరసింహ, అనిల్ చౌదరి,రవిచంద్ర, కుమార్, మల్లిక, పాల్గొన్నారు.



# రెండేళ్లలో రూ. 10 కోట్లతో రాయదుర్గం అభివృద్ధి

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం మార్చి 24 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలోనే రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ. 10 కోట్ల మేర ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలో రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆరు వార్డుల పరిధిలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షరం అండగా.. అభివృద్ధే అజెండాగా...కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ వార్డుల్లో గుర్తించిన ప్రజా సమస్యలను పలువురు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల పక్షాన బాధ్యతాయుత పాత్రను ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యాజమాన్యం పోషిస్తోందన్నారు. న్యాయాన్ని బతికించడానికి, ప్రజా సమస్యలను గట్టిగా ప్రభు త్వానికి వినిపించడానికి ప్రయత్నం చేస్తూనే ఉంటు ందన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఆరు వార్డుల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు, ఇక్కట్లను గుర్తించి తమ దృష్టికి తీసుకొచ్చిన ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి జిల్లా ప్రతినిధులు సురేష్, రామకృష్ణ వారి సిబ్బందిని ఆయన అభినందించారు. గత తెలుగు దేశం పార్టీ పాలనలో రాయదుర్గం పట్టణం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రధానంగా ప్రధాన రహదారుల విస్తరణతో పాటు రైల్వే వంతెనల నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఆ తర్వాత ఐదేళ్ల జగన్ పాలనలో అభివృద్ధి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో ఈ రెండేళ్ల కాలంలోనే సుమారు రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు వేగమందుకున్నాయన్నారు. అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సమస్య పరిష్కారానికి వీటిని ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల కొరత తీవ్రంగా ఉన్నా, రాయదుర్గం మున్సిపాలిటీకి తగిన ఆదాయం కొరవడినా, చంద్రబాబు సహకారంతో అభివృద్ధి పనులు మాత్రం వేగంగా సాగుతున్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో రహదారులను ఆక్రమించుకునినిర్మాణాలుచేపట్టడం వల్ల సమస్యలు ఎదురవుతున్నా యన్నారు. ఆక్రమణలను తొలగించడానికి ప్రయత్నిస్తుంటే న్యాయపరమైన అవరోధాలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల కోరిక మేరకు కొత్త అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరుగుతోం దన్నారు. అలాగే 'అమృత్-2' కింద రూ. 78 కోట్లతోఆరువేలకొత్తకుళాయికనెక్షన్లు ఇవ్వబోతున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో పట్టణ ప్రజలకుఎటువంటితాగునీటిసమస్య ఎదురుకాకుండా చూస్తామన్నారు. పట్టణంలో అర్హులకు కొత్త పింఛన్లు, పక్కా ఇళ్లు, తాగునీటి సౌకర్యం, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నానన్నారు. రాబోయే వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి చూపిస్తామని స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు కురుబప్రశాంతి,బండి భారతి,కడ్డిపూడి మహబూబ్ బాషా, డబ్బిడి శివ తదితరులు పాల్గొన్నారు.





# తెలుగుదేశం పార్టీతోనే రెట్టింపు అభివృద్ధి

### రాప్తాడు మాండ్లు కోసే కేశవ

**రాప్తాడు,మార్చి 24,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెట్టింపు అభివృద్ధి జరుగుతుందని రాప్తాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు మాండ్లు కోసే కేశవ తెలిపారు. మంగళవారం రాప్తాడులో కేశవ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి కల్పన, పరిశ్రమల ఏర్పాటు, మహిళలకు రెట్టింపు అభివృద్ధి పనులు మంజూరు చేయడం, మారుమూల పల్లెల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో ఊరూరా అభివృద్ధి పనులు నిర్వహిసున్నారు. నివాసాల నడుమ సి సి దారులు, గ్రామాల నడుమ తారు రోడ్లు నిర్మిస్తున్నారన్నారు. ఆలయాల అభివృద్ధికి రెట్టింపు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధతో అధికారులతో పని చేయిస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో చెరువులన్నిటికీ నీటిని సరఫరా చేయించడంతో బోరు బావుల్లో నిండుగా నీరు ఉన్నాయన్నారు. రైతులందరూ విరివిగా పంటలను సాగు చేసి ఆదాయం తీసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి పథకాలు మంజూరు చేయించి ముందంజులో ఉంచేందుకు కృషి చేస్తామన్నారు.



## తెదేపా ఆధ్వర్యంలో రాప్తాడులో సంబరాలు



**రాప్తాడు, మార్చి 24, మనంన్యూస్:** రాప్తాడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులఆధ్వర్యంలో ఆర్‌డిటి సంస్థకు నిధులు మంజూరై నందుకు మండల ఎంపీడీవో కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. మండల కన్వీనర్ కొండప్ప, కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాలసునీత ఆధ్వర్యంలోఆర్‌డిటి సంస్థకు ఎఫ్ సిఆర్ఏ నిధులు మంజూరు చేయించారన్నారు.సంస్థ ఆధ్వర్యంలో పేదలకు మంచి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలోమండలతెలుగుదేశంపార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం



**నార్పల మార్చి 24 మనంన్యూస్ :** ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది డాక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం క్షయ నిర్మూలన అవగాహన ర్యాలీని నిర్వహించారుక్షయ వ్యాధి పట్ల ప్రతిఒక్కరూఅవగాహన కలిగి ఉండాలని, అప్పుడే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యమనిఅందుకోసం కలిసికట్టుగాకృషిచేద్దామని స్థానిక డాక్టర్ పేర్కొన్నారు. వైద్యసిబ్బంది అక్కులప్ప,బాలాజీ రావు, ముని రెడ్డి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నేడు మడకశిరలో తలపెట్టిన ఆర్డిటి కృతజ్ఞతా ర్యాలీని జయప్రదం చేయండి

– సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



**అమరాపురం,మార్చి 24,మనంన్యూస్:** నేడు మడకశిర పట్టణంలో తల పెట్టిన కృతజ్ఞతా భారీ ర్యాలీని జయప్రదం చేయాల్సిందిగా అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్.గణేష్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ పునరుద్ధరణకు కేంద్ర హోం శాఖ అను మతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, మడకశిర పట్టణంలో నేడు బుధవారం ఉదయం 10:30 గంటలకు వాల్మీకి సర్కిల్ నుండి వైఎస్ ఆర్ సర్కిల్ వరకు కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ర్యాలీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీతిప్పేస్వామి ఆధ్వర్యంలోనిర్వహించనున్న "కృతజ్ఞతా ర్యాలీ"కీ నియోజకవర్గ ప్రజలు, మహిళలు, విద్యార్థులు, రైతులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా అయన కోరారు.ఈ సందర్భంగా పిఎం నరేంద్ర మోదీ,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా , సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందని గణేష్ తెలిపారు.

## క్షయ వ్యాధిని అంతం చేద్దాం



**రాయదుర్గం మార్చి 24 మనం న్యూస్ :** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా 24 మార్చి 2026 వ తేదీన మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు మెడికల్ సూపరింటెండెంట్ వైద్యులు మెర్సీన్న సుధ మరియు టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీబీ యూనిట్ మెడికల్ అధికారి ఎన్.రమేష్ మాట్లాడుతూ టీబీ ని అంతం చేద్దాం టీబీ ఓడిపోతుంది దేశం గెలుస్తుంది అనే నినాదంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయలుదేరి పాత బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా 2026 మార్చి 24 టీబీ డే సందర్భంగా (టిబి ఎంబీఏ 2.0) వంద రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం కూడా ప్రారంభం చేయడం జరిగిందన్నారు.టీబీ ఎంబీఏ 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ కూడా గళ్ళ పరీక్ష అలాగే ఛాతి ఎక్సరే చేసుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎమ్ కె.సత్యనారాయణ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్ధారణ వ్యక్తి క్రమం తప్పకుండా మందులు వాడటం వలన వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు.అలాగే నిక్షయ్ పోషణ యోజన (ఎన్‌పివై )పౌష్టికాహార నిమిత్తం ప్రతి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 6 నెలలకు గాను 6 వేలు ప్రభుత్వం సహాయం అందిస్తుందని టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి.శ్రీకాంత్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్ఇండెంట్ వైద్యులు మెర్సీన్న సుధ, టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. రమేష్ , మరియు హోమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్‌నాగజ్యోతి,నర్సింగ్ సూపరింటెండ్ రమణమ్మ మరియు టీబీ సిబ్బంది టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎమ్ కె.సత్యనారాయణ, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి.శ్రీకాంత్ నాయక్ మరియు ఐసిటిసి కౌన్సిలర్ కె.కృష్ణమూర్తి ఐసిటిసి ఎల్ టి.అల్తాఫ్ హుస్సేన్ , హెల్త్ అసిస్టెంట్ ఎమ్.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు ,మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది,బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీనివాసులు , వరప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ దినోత్సవం



**సింగనమల మార్చి 24 మనంన్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు శింగనమల సామాజిక ఆరోగ్య కేంద్రం నందు టిబి యూనిట్ పరిధిలోని వైద్య సిబ్బంది ఆశాలతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది . ఇందులో ప్రధానంగా 100 రోజుల టీబీ వ్యాధి అవగాహన ప్రచారం గూర్చి వివరించడమైనది. ఇందులో 2 వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, దగ్గినప్పుడు గళ్ళలో రక్తపు మరకలు, ఛాతి నొప్పి తదితర లక్షణాల్ని గూర్చి వివరించడమైనది. సి. హెచ్.సి వైద్యాధికారి డా రోహినాథ్ వ్యాధి గ్రస్తుల్ని సకాలంలో గుర్తించి చికిత్స మొదలు పెట్టడం పూర్తి చేయడం, చికిత్స కాలంలో తీసు కోవలసిన పోషకాహారంతదితరఅంశాలపైఅవగాహనకల్పించడమైనది. ఈ సందర్భంగా టిబి యూనిట్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన తరిమెల ఆరోగ్య కేంద్ర పరిధిలోని హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, ఆశా శివలక్ష్మి లకు నార్పల ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎ ఎన్ ఎమ్ శ్రీలత ఆశా సుబ్బమ్మ తదితరులకు ప్రసంసా పత్రాలు అందజేయడమైనది. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీ నిర్వహించి చివరగా ప్రతిజ్ఞ నిర్వహించడమైనది. కార్యక్రమంలో టిబి యూనిట్ ఎస్ టి ఎస్ ఉమా మహేశ్వరి , తరిమెల ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గంగాధర్, ఎంపిహెచ్ఓ చంద్ర శేఖర రెడ్డి, లింక్ వర్కర్ విజయకుమార్,హెల్త్‌ప్రొవైడర్స్, ఏఎన్ఎం లు ఆశాలు పాల్గొనడమైనది.



## మడకశిరలో ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ



**మడకశిర,మార్చి 24,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ అస్పత్రి డాక్టర్ శృతి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.స్థానిక ఎంపీపీ పాఠశాల నుండి వై ఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్షయవ్యాధి (టిబి) ఒక తీవ్రమైన అంటు వ్యాధన్నారు. ఇది ముఖ్యంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు. సరైన సమయంలో ఈ వ్యాధిని గుర్తించి, సముచితమైన చికిత్స తీసు కుంటే ఇది పూర్తిగా నయం అవుతుందన్నారు. సమాజంలో టిబి గురించి అవగాహన పెంచడం కోసమే భారీ ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. టిబి ఒక నయం అయ్యే వ్యాధిన్నారు. ప్రజలు భయపడకుండా పరీక్షలు చేయించుకొని, వైద్యుల సూచనలు పాటిస్తే పూర్తిగా ఆరోగ్యంగా మారవచ్చున్నారు. అలాగే మెడికల్ ఆఫీసర్ టిబి లక్షణాలు, నివారణ చర్యలు మరియు ఉచిత చికిత్స గురించి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, బరువు తగ్గడం, జ్వరం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేయించుకోవాలని సూచించారు.టీబీ ని జాయిద్దాం,టీబీ నయం సులభం,టీబీ హారేగా దేశ్ జీతేగా అన్న నినాదాలతో ప్లే కార్డులు చేత బట్టి,పోస్టర్లను ప్రదర్శిస్తూ ప్రజల్లో అవగాహన పెంచారు.టీబీ పట్ల సరైన సమాచారం అందించి,ఉత్తమ ప్రతిభ కనబరచిన వైద్య సిబ్బందికి,విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయమ్మ, హెల్త్ సూపర్ వైజర్లు రాము, సాయి కృష్ణ ,మురళి ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది మరియు ఫోర్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వత నారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం: ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం మార్చి 24 మనంన్యూస్:** రైతు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకం ద్వారా ఏటా మూడు విడతల్లో నేరుగా రైతు ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేస్తోందన్నారు. గుమ్మఘట్ట మండలం పులకుంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలోఆయనపాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి అన్నదాత సుఖీభవ లబ్ధిదారులను పలకరించారు. ప్రతి రైతు కుటుంబం ఆత్మాభిమానంతో గౌరవంగా బతకాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షన్నారు. పంట కాలంలో పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యక్తులనుఆశ్రయించకుండాప్రభుత్వం రూ. 20వేల పెట్టుబడి రాయితీ నేరుగా రైతుల అకౌంటుకు జమ చేయడం జరుగుతోందన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో చంద్రబాబు కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్‌లా రైతుల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారన్నారు. రైతులు ధైర్యంగా పంట పొలాల్లో వ్యవసాయం చేస్తుంటే..! ఏ ఇబ్బంది ఎదురైనా అండగా మేమున్నామన్నారు. సబ్సిడీ ఎరువులు విత్తనాలు అందజేయడంతో పాటు పంట ఆఖరిలో గిట్టుబాటు ధర లేనప్పుడు పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడంజరుగుతోందన్నారు.దాంతో బహిరంగ మార్కెట్లో పంట విలువ పెరిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. లబ్ది పొందిన కొందరు రైతులతో ఎమ్మెల్యే వ్యక్తిగతంగా కలుసుకుని ఈ నగదు వారికి ఎలా ఉపయోగపడిందో అడిగి తెలుసుకున్నారు. రైతుకు ప్రతి సందర్భంలోనూ కొండంతఅండగా నిలుస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి అన్నదాతలు అండగా ఉండాలని కాలవ విన్నవించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు. హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ దానవేంద్ర, కెపి దొడ్డినాగరాజు,మాజీకన్వీనర్ గిరిమల్లప్ప, చెన్నప్ప, సంజీవ, వీరాపురం సత్తి,తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ తహసిల్దారుగా ప్రసన్నకుమార్ బాధ్యతలు స్వీకరణ



**బత్తలపల్లి, మార్చి 24 మనంన్యూస్ :** బత్తులపల్లి డిప్యూటీ తహసిల్దార్ ప్రసన్న కుమార్‌బాధ్యతలుస్వీకరించారు. ధర్మవరంలో పనిచేస్తున్నఆయనజిల్లా ఉన్నత అధికారులు ఇక్కడికి బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక రైతు సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామన్నారు.

## విద్యార్థులపై గరికపాటి వాఖ్యలు తగవు

- అమర్ యాదవ్...



**అనంతపురం, మార్చి 24 మనంన్యూస్** : ఎస్సీ, ఎస్టి, బీసీ మైనార్టీ విద్యార్థులపై చేసిన వాఖ్యలను గరికపాటి నరసింహారావు వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ డిమాండ్ చేశారు. జేఏసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ ప్రవచనాలు చెప్పే వ్యక్తి ప్రభుత్వ హాస్టల్లో, మధ్యాహ్నం భోజనం పథకం పైన విద్యార్థులను చులకన చేసి మాట్లాడడం తగవన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు మధ్యాహ్న భోజనానికి, ప్రభుత్వ హాస్టల్లో ఉండే విద్యార్థులకు వారి మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఖర్చు చేస్తుంటే గరికపాటి వాక్యాలు దేనికి సంకేతమో చెప్పాలన్నారు. ప్రభుత్వం చిన్న బియ్యంతో భోజనాన్ని వడ్డిస్తుంటే గరికపాటి పేద విద్యార్థుల పైన అహంకారగా మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎస్సీ, ఎస్టి, బిసి పేద విద్యార్థులకు అందరికీ గరికపాటి నరసింహ రావు బహిరంగంగా క్షమాపణలుచెప్పాలని డిమాండ్‌చేశారు.భవిష్యత్తులోఇలాంటివి పునరుద్ధం కాకుండా గరికపాటిఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమం నవీన్, గోవర్ధన్, మురళి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి రెన్యూవల్ టిడిపి పాలాభిషేకం



**చెన్నేకొత్తపల్లి మార్చి 24 మనంన్యూస్** : రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) విద్య, వైద్యం, క్రీడలు మొదలగు అంశాలలో సామాన్య ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తోంది.ఆర్‌డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో చెన్నేకొత్తపల్లి మండల కేంద్రము తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు టిడిపి సీనియర్ నాయకులు ఎల్‌నారాయణచౌదరి ఆదేశాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మచిత్రపటాలకు టిడిపిశ్రేణులుపాలాభిషేకంచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ ఎంపీపీ అంకే అమరేంద్ర, బెస్త నాగార్జున,వడ్డే దుర్గ,ఈడిగ చెన్నకేశవ గౌడ్, ఎజ్జే శంకర్, గురు ప్రసాద్, కాన శివారెడ్డి,రంగారెడ్డి, ఎన్ఎస్ గేట్ నాగరాజు, శంకర, చందమూరు ప్రభాకర్, ఆదినారాయణ, నరసింహులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఆర్డీవోగా జి. సూర్యనారాయణ రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ



**ధర్మవరం అర్బన్ మార్చి 24 మనంన్యూస్** : ధర్మవరం డివిజన్ ఇంచార్జ్ ఆర్డీవోగా జిసూర్యనారాయణరెడ్డిమంగళవారంపదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న ఇంచార్జ్ ఆర్డిఓ రామసుబ్బయ్య విజయవాడలోని జనరల్ అడ్మినిస్ట్రేటివ్ విభాగమునకు రిపోర్టు చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. జి సూర్యనారాయణ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లాలోని కలెక్టరేట్ కోనేరురంగారావు కమిటీ(కెఆర్ఆర్‌సిని)లోప్రత్యేక డిప్యూటీ కలెక్టర్గా విధులుకొనసాగిస్తూ, ధర్మవరం ఆర్డీవోగా బదిలీ అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగాకృషిచేస్తానని,కార్యాలయంలోని అధికారులుసిబ్బందిసహాయ సహకారాలతో డివిజన్ ను అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. తదుపరి కార్యాలయ అధికారులు,సిబ్బందినూతనఇంచార్జ్ ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒక నిర్ణయండ ఒక మార్పు శుభ్రంగా మారిన ధర్మవరం చెరువు



మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో ధర్మవరం చెరువు శుభ్రత

**ధర్మవరం అర్బన్ మార్చి 24, మనం న్యూస్:** ధర్మవరం పట్టణ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ధర్మవరం చెరువు శుభ్రత పనులు వేగవంతంగా చేపట్టబడ్డాయని మంత్రికార్యాలయంతెలిపారు. ఇటీవల చెత్తాచెదారంతో పూర్తిగా కాలుష్యానికి గురైన ధర్మవరం చెరువు పరిస్థితి ప్రజల్లో ఆందోళనకు కారణమైంది. ఈ నేపథ్యంలో మంత్రి వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చెరువులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను పూర్తిగా తొలగించి శుభ్రపరిచినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ శుభ్రత చర్యల ఫలితంగా చెరువు నీటి నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని మంత్రి కార్యాలయం పేర్కొంది. ముందు చెత్తతో నిండిపోయిన చెరువు ఇప్పుడు పరిశుభ్రంగా మారి స్థానిక ప్రజలకు ఆహ్లాద కరమైన వాతావరణాన్ని అందిస్తున్నట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ప్రజల ఆరోగ్యం కాపాడటం ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. పరిశుభ్రమైన పరిసరాలు ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలి. చెరువులు, కాలువలు చెత్తతో కలుషితం కాకుండా ప్రజలు సహకరించాలి అని మంత్రి సూచించినట్లు మంత్రికార్యాలయం పేర్కొంది. అలాగే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా చెరువు వద్ద క్రమం తప్పకుండా పర్యవేక్షణ, శుభ్రత కార్యక్రమాలు కొనసాగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం వివరించింది. చెత్త వేయకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శాంసన్, మేస్త్రి ఆంజనేయులు, శానిటరీ సెక్రటరీలు శంకర్ నారాయణ, అన్నపూర్ణ, సిబ్బంది, పాల్గొన్నారు.



## విరాళం అందించిన దాసరి వెంకటరమణ

**సింగనమల మార్చి 24 మనం న్యూస్** : శింగనమల మండలం గురుగుంట్ల గ్రామంలో శ్రీరామనవమి పండుగ ఉత్సవాల కి 50 వేల రూ..విరాళాలు అందజేసిన వైసీపీ నాయకులు దాసరి వెంకటరమణ ఈ సందర్భంగా గురుగుంట్ల గ్రామస్తులు వెంకటేష్ పెద్దన్న లక్ష్మీనారాయణ వరికుటి రామాంజనేయులు గన్నప్ప మల్లికార్జున మాట్లాడుతూ గురుగుంట్ల గ్రామంలో శ్రీరామనవమి పండగ సందర్భంగా ఉత్సవాలకి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు అలాగే గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలు మరియు ఆర్థిక సహాయాలు చేస్తున్న వైసిపి నాయకులు దాసరి వెంకటరమణ కు ప్రశంసల కురిపించారు. గ్రామాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనసు దోచుకుం టున్న దాసరి వెంకటరమణను గ్రామంలో జరగబోయే శ్రీరామనవమి ఉత్సవాలకు ప్రత్యే కంగా ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు మల్లికార్జున పెద్దన్న నారాయణరెడ్డి అనంతగిరి రెడ్డి మల్లికార్జున సుబ్బరాయుడు ఆంజనేయులు మళ్లీ భాస్కర్. తదితరులు పాల్గొన్నారు



## త్రాగునీటి నాణ్యత పట్ల ఎఫ్‌టికె శిక్షణ తరగతులు

- ఎంపీడీఓ డాక్టర్ కేశవ రెడ్డి

**మడకశిర,మార్చి 24,మనం న్యూస్:** రసాయన కాలుష్యంతో త్రాగునీరుయొక్క ప్రతికూల ప్రభావాలు మనుషులను అనారోగ్యంపాలు చేస్తుందని ఎంపీడీఓ డాక్టర్ పి.కేశవ రెడ్డి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు మంగళవారం త్రాగునీరు నాణ్యత పట్ల ఎఫ్‌టికె శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ టి.హరి తదితరులు కలిసి తాగునీరు నాణ్య తపై పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా,పారిశుధ్య విభాగం రాష్ట్ర నీరు పారిశుధ్య మిషన్ ఆధ్వర్యంలో పంచా యతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలకు తాగు నీరు నాణ్యతపై శిక్షణనిస్తూ అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. కలుషితమైననీరు-ఆరోగ్య ప్రభావాలు పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేదిశగా అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు.తాగునీటి పరీక్షల్లో పి ఎచ్,అల్కాలినీటి,హార్డ్నెస్, క్లోరైడ్, ఫ్లోరైడ్, నైట్రేట్, ఐరన్,రెసిడ్యూయల్ క్లోరిన్ 8రకాల పరీక్షలునిర్వహించాలనిఎంపీడీఓ పలు సూచనలు, సలహాలు నిచ్చారు.ఏది ఏమైనను తాగునీరు నాణ్యతపైప్రతిఒక్కరికిఅవగాహన కల్పించాల్సిందిగా వారు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మండల ంలోని పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య కార్య కర్తలుసచివాలయసిబ్బందితదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ పై కూటమి నాయకులు ఆనందం

**బత్తలపల్లి, మార్చి 24 మనంన్యూస్ :** ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో బత్తలపల్లిలో కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మండల నాయకులు భారీగా పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల తెదేపా కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు యర్రాయపల్లి సుబ్బరాయుడు మాట్లాడుతూ గత 50ఏళ్లుగా ఆర్డీటీ సంస్థ జిల్లాలో అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. వేలాది మంది పేదల జీవితాల్ని మార్చిన సంస్థ ఆర్డీటీ అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయం, క్రీడల్లో వారు చేసిన సేవలు ప్రభుత్వంతో సమానంగా ఉన్నాయన్నారు. అలాంటి సంస్థకు గత ప్రభుత్వ హయాం నుంచి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇది తమ దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను కలిసి పరిస్థితి వివరించామన్నారు. ఆర్డీటీ ఫైల్ ను ముందుకు కదిలేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారన్నారు. ఆ తర్వాత మంత్రి నారా లోకేష్ కూడా దీనిపై బలంగా నిలబడ్డారన్నారు. ఈ విషయాన్ని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినప్పుడు కచ్చితంగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ తీసుకొస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన పలుసార్లు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాను కలిసి పరిస్థితిని వివరించారన్నారు. ఇప్పుడు రెన్యూవల్‌గా అనుమతులు రావడంతో జిల్లా ప్రజల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. దీని కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు నెట్టెం రమణ, కాకర్ల సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, బీజేపీ నాయకులు వీరనారప్ప, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్యప్ప, యూనిట్ ఇంచార్జ్ బత్తల మనోజ్, బోయపాటి రాము, గోనుగుంట్ల పరేష్, పల్లపోతల శ్రీరాములు, దేరంగుల హరి, ప్రతాప్, వీరా, నాగార్జునరెడ్డి, నూర్ శుభహాన్, బొజ్జప్ప, మాతంగి హరి, శ్రీనివాస్, రమణప్ప, దామోదర్, దిలీప్, కుంటాల బాల, కృష్ణమూర్తి, వెంకటరాముడు, రమేష్ బాబు, అప్పస్వామి, సదాశివా, మౌలా,మూళ్ళగురు గోపాల్,మాల్యావంతం బాబు, చెంద్రశేఖర్, కృష్ణయ్య, విశ్వనాథ్, దురగమప్ప, బాలకృష్ణ, గౌతమ్, చంద్రశేఖర్ గౌడ్, శంకర్, గంగాధర మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## నేడు మడకశిరలో తలపెట్టిన కృతజ్ఞతా ర్యాలీని జయప్రదం చేయండి

**– టిడిపి మండల కన్వీనర్ కృష్ణ మూర్తి**



**అమరాపురం,మార్చి 24,మనంన్యూస్:** నేడు మడకశిర పట్టణంలో తల పెట్టిన కృతజ్ఞతా భారీ ర్యాలీని జయప్రదం చేయాల్సిందిగా అమరాపురం టిడిపి మండల కన్వీనర్ ఇ.కృష్ణ మూర్తి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ పునరుద్దరణకు కేంద్ర హోం శాఖ అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, మడకశిర పట్టణంలో నేడు బుధవారం ఉదయం 10:30 గంటలకు వాల్మీకి సర్కిల్ నుండి వైఎస్ ఆర్ సర్కిల్ వరకు కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ర్యాలీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "కృతజ్ఞతా ర్యాలీ"కీ నియోజకవర్గ ప్రజలు, మహిళలు, విద్యార్థులు, రైతులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలోహాజరైవిజయవంతంచేయవలసిందిగాఅయనకోరారు.ఈ సందర్భంగా పిఎం నరేంద్ర మోదీ,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా , సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి, నారా లోకేష్‌లకుకృతజ్ఞతలుతెలియజేయడం జరుగుతుందని కృష్ణ మూర్తి తెలిపారు.

## ఎంపీడీవో ఆఫీసులో చలివేంద్రం ఏర్పాటు




**చెన్నేకొత్తపల్లి మార్చి 24 మనంన్యూస్ :** మండల కేంద్రము ఎంపీడీవో ఆఫీస్ నందు వేసవికాలాన్ని దృష్టిలోఉంచుకొని ఆఫీసుకువచ్చి వెళ్లే ప్రజలు దాహార్తినితీర్చేందుకుచలివేంద్రంఏర్పాటుచేయటంజరిగింది. ఈ చలివేంద్రాన్ని స్థానిక ఎంపీడీవో బాలకృష్ణుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ, ఏపీఓ, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఆర్ ఏ పునరుద్ధరణకు కృషి చేసిన అందరికీ ఎంపీ అంబికా కృతజ్ఞతలు

**అనంతపురం మార్చి 24 మనంన్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, కేంద్ర మంత్రులకు, ఎన్డీఏ కూటమి లోక్ సభ రాజ్యసభ సభ్యులకు అలాగే సహకరించిన ఉమ్మడి అనంతపురం జిల్లామంత్రులు, శాసనసభ్యులకు అనంతపురం ప్రజల తరపున అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎఫ్ ఆర్‌సిఏపునరుద్ధరణతోఅనంతపురంలోనిరుపేదల జీవితాలు బాగుపడుతున్నాయని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆశ బావ వ్యక్తం చేశారు.

## ఆర్‌డిటి సంస్థకు ఎఫ్ సిఆర్‌ఏ సంతోషకరం



**గార్లదిన్నె మార్చి 24 మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం 23వ తారీఖున ప్రకటించిన ఆర్‌డిటి,ఎఫ్‌ఆర్‌సిఏ సేవలను కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు ఎంతో సంతోషకరము ఈ సంతోషకరమైన వార్త తో అనంత పురము జిల్లాలో పేద ప్రజల కన్నీటి బాధలు తొలగిపోయాయి ఇన్నాళ్లు పడ్డ శ్రమకు నిజమైన న్యాయం జరిగిందని ప్రజలలో ఒక పండుగ వతారణము తెచ్చిందని దీనికి కేంద ప్రభుత్వానికి,కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ఉన్నామని ఇందుకోసశీ కష్టపడినా ప్రజా సం ఘాల నాయాలకు ప్రతి ఒక్కరికి , పాటు పడిన ప్రజానీకానికి అభినందనలు తెలుపుతున్నామని ఇక నుండి ఆర్‌డిటి సేవలు యాధావిధిగా కొనసాగుతా యని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హెచ్. రామాంజనేయులు మాట్లాడం జరిగింది.ఆయనతో పాటు మండల స్థాయిలో వివిధ సంఘాల నాయకులు దళిత ప్రజలు పాల్గొన్నారు.

# నాడు పన్నీరు...నేడు కన్నీరు...!



- **నిలకడ లేని ధరలతో అరటిసాగు రైతులు ఆందోళన**
- **ప్రభుత్వాలు ఆదుకోకుంటే రైతన్న ఆర్థికంగా చితికి పోవాల్సిందే**
- **యుద్ధాల పేరుతో దళారీలు ధరలు తగ్గింపు**

**ధర్మవరం అర్బన్ మార్చి 24, మనం న్యూస్:** ఆరుగాలం కంటికి రెప్పలా పంటను కాపాడుకొని... అధిక దిగుబడి సాధించిన అరటి సాగు అన్నదాతకు మార్కెట్లో నిలకడ లేని ధరలతో నిస్సహాయ స్థితిలో ఉండాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. 20 రోజుల క్రితం టన్ను అరటి 20 వేల నుంచి 24 వేల వరకు తోట వద్ద వ్యాపారులు కొనుగోలు చేశారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. తోటి రైతులు ధరలను చూసి సంబరపడ్డారు. ఆ సంబరాలు నెల రోజులు కూడా గడవక మునుపే నిలకడ లేని ధరలతో రైతు ఇంట కన్నీరు అలుముకుంది. వ్యాపారులు యుద్ధం పేరుతో ఎగుమతులు లేవని ఉన్న ధరలను కూడా తగ్గించి టన్ను 5000 నుంచి 6000 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా దాదాపు వేల హెక్టార్లకు పైగా దీర్ఘకాలిక వాణిజ్య పంట అరటి సాగు చేశారు. యాజమాన్య పద్ధతిలో ఎకరంలో అరటి సాగు కోసం సుమారు లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేశారు. ఈలెక్కన జిల్లా వ్యాప్తంగా రూ. లక్షలు పెట్టుబడితో అరటి సాగు చేశారు. ధరలు లేక పెట్టుబడులు దక్కక అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే చేసిన అప్పులు తీర్చలేక ఆర్థికంగా చితికి పోవలసిన దుస్థితి నెలకొందని అరటి సాగు రైతులు వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వాలు ఆదుకోవాలి... ప్రతి ఏటా వర్షాధారం కింద వేరుశనగ పంటలు సాగు చేసి నష్టాలు బాట పట్టిన రైతన్నలు దీర్ఘకాలిక పంటల వైపు మొగ్గు చూపారు. ఈ నేపథ్యంలో అప్పులు చేసి బ్యాంకులో బంగారు నగలు తాకట్టు బోర్లు వేయించారు. వందల అడుగులు బోర్లు తవ్వించి నీటి చెవ్వలేక నిరుత్సాహపడ్డారు. కానీ పట్టు వీడిని విక్రమార్కుల వలె రైతన్నలు పాతాళ గంగమ్మను పైకి తీసుకురావడానికి ఎనలేని కృషి చేస్తున్నారు. ఇంచు, రెండించులు నీళ్లు బోరు బావుల్లో వస్తే... వాటికి బిందు సేద్యపు పరికరాల ఆధారంగా అరటి పంటను లక్షలు వెచ్చించి సాగు చేశారు. పంట దిగుబడి బాగుందని సంబరపడ్డారు. ఎగుమతులు లేవని ధరలు పతనం కావడంతో అరటి సాగు రైతులు పంట దిగుబడిని చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత కండగా నిలిచి గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతన్నలు రైతు సంఘం నాయకులు పెద్దన్న కోరుతున్నారు.



## పెనుకొండలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం అవగాహన ర్యాలీ



**పెనుకొండ మార్చి 24 మనం న్యూస్ :** ప్రపంచ క్షయ (టీబీ) నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెనుకొండ టీబీ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈర్యాలీలోపెనుకొండ ప్రభుత్వా సుపత్రికి చెందిన డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ రిహానా, డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ లలిత కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ రిహానా మాట్లాడుతూ టీబీ గాలిలో వ్యాపించే వ్యాధి అని, టీబీ ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడినప్పుడు చిన్న సూక్ష్మ కణాలు గాలిలోకి వెళ్తాయని, ఆ గాలిని పక్క వాళ్ళు శ్వాస ద్వారా తీసుకుంటే వారికి సోకే అవకాశం ఉందన్నారు. మూసివేసిన గదుల్లో ఎక్కువగా వ్యాపిస్తుంది రోగితో ఎక్కువ సమయం దగ్గరగా ఉండే వారికి ప్రమాదంఎక్కువన్నారు.చేతులు కలపడం, భోజనం పంచుకోవడం వలన సాధారణంగా వ్యాపించదని , టీబీ ఉన్న వ్యక్తి దగ్గు నియమాలు పాటించాలని , మాస్కు ధరించాలని , ఇంటిలో గాలి సరిగా వెళ్లేలా చూడాలని , టీబీ ఉన్నవారు డాక్టర్ చెప్పిన మందులు పూర్తిగా తీసుకోవాలని , మందులను మధ్యలో ఆపకూడదన్నారు.అలాగే మంచి పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు.డాక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ టీబీ వ్యాధి ఉన్నవారు భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం నుంచి అవసరమైన మందులు, పోషకాహారం సక్రమంగా అందుతాయని తెలిపారు.డాక్టర్ లలిత కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిఎంఐ 18.5 కంటే తక్కువ ఉన్నవారు, చక్కెర వ్యాధిగ్రస్తులు, బీడీకార్మికులు,పొగాకు వినియోగించే వారు, సిమెంట్ కంకర పనులు చేసే వారు, అలాగే దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు టీబీ సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వివరించారు. టీబీ లక్షణాలుఉన్నవారుప్రభుత్వఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు, ఎక్స్-రే సదుపాయం పొందవచ్చని తెలిపారు.ఈసందర్భంగాదాతలుఅందించిన నిత్యావసర సరుకులను టీబీ రోగులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీబీయూనిట్ ల్యాబ్ సూపర్వైజర్ శశిధర్, టీవీ హెచ్‌పి రెడ్డమ్మ, ఎన్‌టీపీఎల్‌టి అఫ్జల్, హెల్త్ సూపర్వైజర్ చంద్ర, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్, పట్టణ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.




# ఆర్డీటికి ఎఫ్.సీ.ఆర్.ఏ. పునరుద్ధరణ పట్ల హర్షం

**మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన డా. నల్లాని**



**అనంతపురం, మార్చి 24 మనంన్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో 50 సంవత్సరాలకు పైగా విశేషసేవలందిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డీ.టి) మళ్లీ విదేశీ నిధులను పొందేలా అనుమతులను పునరుద్ధరించడం పట్ల ప్రముఖ సామాజికవేత్త, రచయిత్రి, కేంద్ర ప్రభుత్వ 'రాజ్య మహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత డాక్టర్ నల్లాని రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. లక్షలాదిమంది తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషించేలా ప్రత్యేకకృషి చేసి, ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ సాధించిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు డా. నల్లాని ధన్యవాదములు తెలిపారు. ప్రజల జీవితాల్లో కీలక భాగమైన ఆర్డీటీ సేవలు ఇకపై యథావిధిగా కొనసాగుతాయన్నారు. ఈ సేవలు నిరంతరాయంగా అందేలా చూడాలని మాట ఇచ్చిన మంత్రి లోకేష్ తన మాటను నెరవేర్చాడని ఆమె ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన సంప్రదింపుల్లో, పేదల ఇళ్లలో వెలుగు నింపడం, నిరుపేద పిల్లల విద్య, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారత, వైద్య సేవలందించడంలో ఆర్డీటీ దశాబ్దాలుగా చేస్తున్న విశేష కృషిని లోకేష్ వివరించడం అభినందనీయమన్నారు. ఆర్డీటీకి ఉన్న అడ్డంకులు తొలగిపోయి, ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సీ.ఆర్.ఏ) ప్రకారం ఆర్డీటీ రెన్యువల్ పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమెప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులందరికీ డాక్టర్‌నల్లానిరాజేశ్వరి ధన్యవాదములుతెలిపారు.అనేక దశాబ్దాలుగా సేవాస్ఫూర్తితో పనిచేస్తున్న ఆర్డీటీ నిర్వాహకులు అన్నే ఫెర్రర్, మాంచో ఫెర్రర్, విశా ఫెర్రర్ తదితరులకు డాక్టర్ నల్లాని రాజేశ్వరి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## అవధూత శ్రీ తిక్కయ్యస్వామి సేవకులకు సత్కారం



**నార్పల మార్చి 24 మనంన్యూస్** : మండల కేంద్రంలోని అవధూత శ్రీ తిక్కయ్యస్వామి 102ఆరాధన మహోత్సవంలో పాల్గొని సేవలందించిన వారికి వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా సన్మానకార్యక్రమంజరిగింది. ఉట్ల పరుస కార్యక్రమంలో పాల్గొని భక్తాదులకు సేవలందించడంహర్షదాయకమని,ఈ మహోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగాఅభినందనలుతెలియజేస్తున్నాననినార్పల సత్యనారాయణరెడ్డి తెలిపారు.తిక్కయ్యస్వామి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న వారికి తిక్కయ్యస్వామి ఆశీస్సులుఎల్లప్పుడూఉంటాయనిఆయనతెలిపారు. కార్యక్రమంలో నార్పలసత్యనారాయణరెడ్డి, గవ్వల సుబ్బయ్య, సుల్తాన్ పేట పెద్దిరెడ్డి, మదమంచి ప్రతాప్ చౌదరి, చికెన్ గోపాల్, గవ్వల శ్రీరాములు పాల్గొన్నారు

## డాక్టర్ల నిర్లక్ష్యం రైతుకు శాపం



- 80వేలు విలువ చేసే ఆవు మృతి
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విన్నపం

**రామగిరి మార్చి 24 మనం న్యూస్** : రామగిరి మండల పరిధిలోని పేరూరు గ్రామం ఆడవాల రామన్నకు చెందిన 80వేలు విలువచేసే ఆవు మంగళ ˇవారం మృతి చెందింది. రైతు రామన్న తెలిపిన వివరాల మేరకు సోమవారం ఉదయం నుండి ఆవు మేత మేయకుండా కొంత నీరసంగా ఉందని, ఈ విషయమై స్థానిక పశువుల ఆసుపత్రి డాక్టర్ కు వివరించి ఆవును పశువుల ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు పరీక్షించి ఏమీ కాదులే ఇంటికి తీసుకెళ్లమని తెలిపారని, ఇంటికి తీసుకెళ్లాక 8 నెలలు కడుపుతో ఉన్న ఆవు మరింత నిరసించి పూర్తిగా నీరు, మేతమేయకుండా నాలుక బయటకు పెట్టి నురుగు కక్కుతోందని ఈ విషయమై మరోసారి డాక్టర్ ను సంప్రదించగా, చెన్నేకొత్తపల్లి ఆసుపత్రికి తరలించమని చెప్పారు, అంబులెన్స్ కోసం చెన్నైకొత్తపల్లి కి సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఫోన్ చేసిన వారు స్పందించలేదని, అంబులెన్స్ మంగళవారం వచ్చిందని అప్పటికే ఆవు మృతి చెందిందని సరైన సమయానికి అంబులెన్స్ వచ్చి ఉంటే నా ఆవు బ్రతికేదని, మా గ్రామంలో పశువుల ఆసుపత్రి లేకపోవడం, సరైన సమయానికి అంబులెన్స్ వారు స్పందించకపోవడం, డాక్టర్ల నిర్లక్ష్యంతో 80వేలు విలువ గల నా ఆవు మృతి చెందిందని, మా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది కలిగించిందని, దీనిపై స్పందించి ప్రభుత్వం వారు మాకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆయన తెలిపాడు.

## కుల్లాయి స్వామి ఆలయానికి భారీ ఆదాయం

**నార్పల మార్చి 24 మనంన్యూస్** : మండలంలోని ప్రసిద్ధ గూగూడు కుల్లాయిస్వామి దేవస్థానానికిచెందిన హుండీని దేవాదాయ శాఖ అధికారులు, గ్రామపెద్దలుసంయుక్తంగా ఉండిలెక్కింపునుమంగళవారం పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల నిఘాలో లెక్కింపును చేపట్టారు. హుండీ ద్వారా 28 లక్షల,11వేల,66రూపాయలునగదు, 17 గ్రాముల బంగారు, 150 గ్రాముల వెండి భక్తాదుల ద్వారా ఆలయానికి హుండీ ఆదాయం వచ్చినట్టు దేవదాయ శాఖ అధికారులుతెలిపారు.కార్యక్రమంలో దేవాదాయశాఖఅసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున, ఈవోశోభ, గ్రామ పెద్దలు షేక్ జాఫర్ వలి, మాజీ చైర్మన్ తలారిరాజన్న,పూజారినరసింహులు,మిద్దె రాజశేఖర్ , ఓబులేసు పాల్గొన్నారు.



# పిఆర్సి ,డిఏలు బకాయిల చెల్లింపు చేయాలి



**ధర్మవరం అర్బన్ మార్చి 24 మనంన్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఆర్సి ఏర్పాటు, పెండింగ్ డి.ఏ.లు, బకాయిల చెల్లింపు, మెమో నెంబర్ 57 వర్తింపు, సిపిఎస్ రద్దు తదితర ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టినట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి పి అమర్ నారాయణరెడ్డి తెలిపారు.నిరాహార దీక్ష చేపట్టిన వారిలో ఆర్ .రామకృష్ణ నాయక్ ,మేరీ వరకుమారి ,నాగేంద్రమ్మ ,లతా దేవి పెద్దకోట్ల సురేష్ కుమార్,కేజీవి నాగిరెడ్డి,రామాంజనేయులు,బి, కృష్ణ తేజ,ఏ అజయ్ కుమార్ దీక్షలో పాల్గొనడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆరు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్‌కు అందజేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలు వెంటనే స్పందించి నెరవేర్చాలని, ప్రభుత్వం స్పందించకపోతే,ఏప్రిల్ 1వ తేదీ రెండు రోజులు పాటు అన్ని జిల్లా కేంద్రాల ఎదుట ఇదే సమస్యల మీద రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు.అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర రాజధాని విజయవాడ కేంద్రంగా ఏప్రిల్ 15 నుంచి 19 వరకు ఐదు రోజులు పాటు రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు.అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే చివరిగా ఏప్రిల్ 28వ తేదీ చలో సెక్రటేరియట్ చేపట్టినట్లు వారి హెచ్చరించారు. రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా నాయకులు పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు చలపతి, అల్లా బకాస్ ,నాగేంద్ర,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషుస్థానిక సిఐటియు నాయకులు రమణ ,ఆదినారాయణ,ఏపీ ఎన్జీవో నాయకులు శ్రీనివాసులు,వివిధ విద్యార్థి సంఘ నాయకులు మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ యుటిఎఫ్ నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య ,లతా దేవి, గోపాల్ రెడ్డి, వెంకట కిషోర్, ఆదినారాయణ, నారాయణస్వామి, రాంప్రసాద్, బిల్లే రామాంజనేయులు, ఆదిశేషు, బాలగోండ్ల ఆంజనేయులు, గడ్డం రామ్మోహన్‌లి తదితరులతోపాటు 112 మంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. తదుపరి దీక్షలో కూర్చున్న తొమ్మిది మంది యూటీఎఫ్ నాయకులను రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్ర రెడ్డి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆది శేషు నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు.

# పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు



### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 24 మనంన్యూస్ :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు 67వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2025 నవంబర్ లో జరిగిన భాగస్వామ్య సదస్సు లోని ఇందన, పర్యాటక, ఆహార సంభందిత విభాగాలలో జిల్లాలో ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్న భారీ పరిశ్రమల మీద మరియు వివిధ నిర్మాణ దశలలో వున్న భారీ పరిశ్రమల మీద సమీక్షా సమావేశం నిర్వహించి ఈ పరిశ్రమలు త్వరితగతిన ఉత్పత్తిని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో వివిధ దశలలో వున్న పరిశ్రమల ఉత్పత్తి ని వేగవంతం చేయలని జెడం ని ఆదేశించారు. ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించెల చర్యలు చేపట్టాలని జెడ్ఎం ఏపిఐఐసిని ఆదేశించారు, జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 4 యూనిట్లకు గాను విదుత్ రాయితీ లకు 95 వేల 322 రూపాయలు, వడ్డీ రాయితీ కింద 2 యూనిట్లకు గాను 3 లక్షల 73 వేల 832 రూపాయలు,పెట్టుబడిరాయితీకింద12 యూనిట్లకు గాను 84 లక్షల 2 వేల 720 రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపన కు అనుమతుల కోసం ఈ నెల 2,235 దరకస్థులు అందగా సింగల్ డెస్క్ విధానం ద్వారా 2215 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. పెండింగ్‌లో వున్న కాలుష్య నియంత్రణ మండలిలోని 14 దరఖాస్తులను మరియు ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్‌లో వున్న 1 దరకస్థులను, జిల్లా పరిపాలన శాఖలో వున్న 2 దరకస్థులను వెంటనే పరిష్కరించాలి అని ఆదేశించారు. పీఎంఈజిపి మరియు పిఎంఎఫ్ఎంఈ పథకాలు ద్వారా అర్హులైన వారినుండినాణ్యతగల పథకాలను ఎంపికచేయాలి అని పరిశ్రమల అధికారిని ఆదేశించారు విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్‌డిఎంని ఆదేశించారు. జిల్లా లోని సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్ఏఎంపి కార్యక్రమములో భాగంగా నిర్వహించాల్సిన ఉద్యామ్, ఈఎస్టిడిపి, విడిపి, జెడ్ తదితర కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, ఏపీఐఏసి జెడ్ఎం నాగకుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, ఆర్టిఓ చౌదరి, ఫారెస్ట్ రేంజ్ అధికారి శివరాం, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ అన్సారి హుస్సేన్, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, డిక్కీ ప్రతినిధి సి.వెంకటేశులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి



**ధర్మవరం అర్బన్ మార్చి 24 మనం న్యూస్ :** ధర్మవరం పట్టణంలో అర్హులైన పేదలకు రెండు సెంట్లు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో కూడా మూడు సెంట్ల ఇంటి స్థలమును ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపులో భాగంగా ధర్మవరం పట్టణం రూరల్ ప్రాంతాల్లో అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకోవాలన్నారు. గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీ ని వెంటనే అమలు చేయాలి అని తెలిపారు. పేదల సొంతింటి కల, కలగానే మిగిలిపోకూడదని కూలీ నాలి చేసుకుంటున్న పేద ప్రజలు బాడుగలు కూడా కట్టలేక పిల్లల చదువులు ఫీజులు వారి జీవనాధారానికి కావలసినంత ఆదాయం లేక చాలా ఇబ్బందులు పడుతూ దుర్భర జీవితం గడుపుతున్నారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాల్లో మూడు సెంట్లు,పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు డబ్బులు ఇచ్చి పక్క గృహాలు కట్టించి ఇవ్వాలి అని తెలిపారు. భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని పంపిణీ చేయాలి అని, అలాగే టిడ్కో ఇల్లు వెంటనే



లబ్ధిదారులకు స్వాధీనం చేయాలిఅని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు, ఎర్రంశెట్టి రమణ, శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, మరియు, శ్రీనివాసులు, గోవింద రాజు, లక్ష్మీనారాయణ, సుబ్బు, మసూద్, జనార్దన్, చిన్న,బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేసినప్పుడే పోలీస్ శాఖపై నమ్మకం పెరుగుతుంది



-ఆదిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలి
-గ్రామాలలో గొడవలు సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరించండి
-బేసిక్ పోలీసింగ్ తో పాటు బీట్ సిస్టం పెంచి తనిఖీలు విస్తృతం చేయాలి
-డ్రంక్ అండ్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించాలి
-రౌడీ షీటర్లు.. ట్రబుల్ మాంగర్లు గతంలో నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి
-తప్పు చేసినవారికి శిక్ష పడితే... మరొకరు తప్పు చేయడానికి భయపడతారు--పోలీస్ అంటే క్రిమినల్స్‌లో భయం పుట్టాలి
- జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్
-వివిధ కేసులలో అత్యంత ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, ప్రశంస పత్రాలు, క్యాష్ రివార్డ్స్ అందజేసిన.. జిల్లా ఎస్పీ
-పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం

**పుట్టపర్తి మార్చి 24 మనం న్యూస్ :** బాధితులకు న్యాయం చేసినప్పుడే పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని ఆదిశగా పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టంగా పనిచేయాలినీ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తి సాయి ఆరామంలో అన్ని సబ్ డివిజన్ల డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు.

**వివిధ కేసులపై విస్తృత సమీక్ష:** మహిళా నేరాలు, ఫోక్సో, మిస్సింగ్ కేసులు, ఎన్‌డిపిఎస్, మర్డర్, చోరీలు, ప్రాపర్టీ నేరాలు, గ్రేవ్ ,పెండింగ్ కేసులు, ఎన్ బి డబ్ల్యూ ఎస్ , పి టి, యు ఐ వారెంట్స్ తదితర కేసులపై ఎస్పీ కేసువారీగా వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు.చాలా కాలంగా పెండింగులో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో సాక్ష్యాలతో నేర నిరూపణ చేసి శిక్షలు పడే విధంగా చూడాలని ఆదేశించారు. నాన్ బేలబుల్ వారెంట్లు ఉన్న వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని స్పష్టం చేశారు. డీఎస్పీలు కేసులను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని, ప్రాధాన్యత కేసుల్లో డీఎస్పీలు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రౌడీషీటర్ల , పాత నేరస్తులపై ఎప్పటికప్పుడు వారి కదలికలను పర్యవేక్షించాలి. ప్రతి ఆదివారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని,ఎక్కువ నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. బైండవర్ కేసులలో నిబంధనలు అతిక్రమిస్తే అలాంటి వారిని కోర్టులో హాజరపరచండి.. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.సైబర్ నేరాలు, మహిళా భద్రత, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణనైట్ డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచాలన్నారు.పేకాట ,మట్కా గంజాయి, కోడి పందాలు పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలనిగ్రామ సందర్శనలు చేసి ఎక్కడైనా గ్రామాలలో గొడవలు సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలకు ఇప్పటినుండే సన్నద్ధం కావాలన్నారు.ప్రజల్లో సైబర్ నేరాలు, మోసాలతోపాటు సోషల్ మీడియాపై చైతన్యం కల్పించాలని ఆదేశించారు.చోరీ కేసులు నమోదైన వెంటనే ఛేదించి, చోరీలుకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలన్నారు.రాత్రి వేళల్లో బీట్ సిస్టం గస్తీలు చేపట్టడంతో పాటువిజిబుల్ పోలీసింగ్ పెంచాలిఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలిఅన్ని కేసులకు సంబంధించిన సమాచారం సి సి టి ఎన్ ఎస్ లో విధిగా, పూర్తిగా నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు."ప్రతి కేసులో పోలీసులు నిబద్ధతతో పనిచేస్తే, నేరస్తుల్లో భయం, ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. అదే నిజమైన పోలీస్ విధి నిర్వహణ " అని







ఎస్పీసూచించారు. అనంతరం వివిధ కేసులలో అత్యంత ధైర్య సాహసాలు ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డ్స్, ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ కావిడి నాగేంద్రను పట్టుకోవడంలో ధైర్యసహసాలు చూపిన హిందూపురం టీం.. డి.ఎస్.పి కెవి మహేష్..,హిందూపురం అప్ గ్రేడ్ సీఐ ఆంజనేయులు, హిందూపురం రూరల్ జనార్ధన్, ఎస్సైలు నరేంద్ర ,మునీర్ అహ్మద్, కానిస్టేబుళ్లు రవి, ,సుబ్రహ్మణ్యం. బైండోవర్ కేసులలో హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ,చిలమత్తూరు ఎస్సైలు నరేంద్ర, మునీర్ అహ్మద్. లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు పరిష్కరించినందుకు నల్లమాడ సర్కిల్ సిఐ శ్రీనివాసులు, ఓడిసి ,నల్లమాడ , ఆమడుగూరు ఎస్ఐలు సతీష్, మల్లికార్జునరెడ్డి గోపాలకృష్ణ, అగలి ఎస్ఐ శోభారాణి, జిల్లా పోలీస్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ విభాగంలో.. ఖలీల్, మహేష్. ఎస్బి విభాగంలో కానిస్టేబుల్ చంద్రశేఖర్, డి సి ఆర్ బి లో రాజేష్ కుమార్. ఆర్మ్డు రిజర్వ్ కానిస్టేబుల్ మహేష్. ఫ్యామిలీ కౌన్సిలింగ్‌లో కేసులు పరిష్కారం చేయడంలో
మహిళ కానిస్టేబుల్ ప్రభావతి, మొబైల్ రికవరీలో నరసింహ, కృష్ణనాయక్ తదితర పోలీస్ సిబ్బందికికు జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు నగదు రివార్డ్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత సురాన,డీఎస్పీలు విజయ్ కుమార్, నర్సింగప్ప, శివ నారాయణస్వామి కేవీ మహేష్, ఏవో వేణుగోపాల్ , ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ సీఐ నరేందర్ రెడ్డి, డిటిఆర్బీసీఐ లక్ష్మీకాంత్ రెడ్డి శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఇతర సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి కొరతకు చెక్... మద్దేపల్లిలో 'వాటర్ షేరింగ్' ప్రారంభం

**నల్లచెరువు, మార్చి 24: మనం న్యూస్ :** ఓరువాయి గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దేపల్లి గ్రామంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న నీటి కొరత సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. చిన్న, సన్నకారు రైతులు అధికంగా ఉన్న ఈ గ్రామంలో, ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతులు గత 15 సంవత్సరాలుగా నీటి లేమితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పంట భూములను బీడు భూములుగా మార్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని గమనించిన వాసన్ సంస్థ రైతులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, ఉమ్మడి నీటి యాజమాన్యం (వాటర్ షేరింగ్) విధానం పై అవగాహన కల్పించింది. నీటిని పరస్పరం పంచుకొని వినియోగించుకుంటే వ్యవసాయం పునరుద్ధరణ సాధ్యమని వివరించడంతో రైతులు సానుకూలంగా స్పందించారు.ఈ క్రమంలో మంగళవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ వాటర్ షేరింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటే గ్రామీణ వ్యవసాయం పునరుజ్జీవం పొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో వాసన్ డైరెక్టర్ రవీందర్, రాయలసీమ వాసన్ హెడ్ ఉత్తప్ప,వాసన్ సంస్థ మేనేజర్ సురేష్, ఎంపీడీవోతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ రైతులు ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, ఇటువంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆర్డీటీ రెన్యూవల్ లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కృషి ఎనలేనిది

**కళ్యాణదుర్గం టౌన్ మార్చి 24 మనం న్యూస్** : అనంతపురం జిల్లా పేదల పాలిట ఆపద్బాంధువు ఐన ఆర్డీటీ రెన్యూవల్ కేంద్ర ప్రభుత్వం చేయడం అనంతపురం జిల్లా ప్రజలకు ఒక గొప్ప వరం. ఆర్డీటీ రెన్యూవల్ విష్యం లో అవకాశం దొరికిన ప్రతి సరి మంత్రి నారాలోకేష్ తో విన్నవించుకొని చర్చించిన మా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రయత్నం చాల గొప్పది. అదే విదంగా కేంద్రం ఆర్డీటీ రెన్యూవల్ చేసే దిశగా ఆలోచింపచేసిన మన మంత్రి నారాలోకేష్ పట్టుదల ఉహించలేనిది. ఇది కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమైనందుకు మేము హర్షం వేసక్తం చేస్తున్నాము.



## పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లలో పక్కా ఇల్లు నిర్మించాలి

**కళ్యాణదుర్గం టౌన్ మార్చి 24 మనం న్యూస్ :** ఇల్లు లేని పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు లలో ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు సాగుభూమి కేటాయించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు లో భాగంగా ఇల్లు స్థలాలు సాధనకై కళ్యాణదుర్గం ఆర్డీవో ఆఫీస్ ముందు నిరసన తెలిపి, ఏవో కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గంలోని ఐదు మండలాలు మరియు పట్టణంలో పేదలకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు నివేశన స్థలం కేటాయించి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు లక్షలాది రూపాయలు డబ్బులు తిరిగి ఇవ్వాలన్నారు. గతంలో ఒక సెంటు కేటాయిస్తూ ఏర్పాటుచేసిన కాళీ వైయస్సార్ లేఔట్లను రెండు సెంట్లు మూడు సెంట్లు కు మార్పు చేసి లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. వైయస్సార్ లేఔట్ లో ఉన్న ఖాళీ స్థలాలను తక్షణం లబ్ధిదారులకు



కేటాయించాలని అన్నారు. బాడుగ ఇల్లులో నివసిస్తున్న లబ్ధిదారుల కు ప్రభుత్వం ఇంటి అద్దె చెల్లించాలని వారు అన్నారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ఏవో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సెట్టూరు మండల కార్యదర్శులు ఆంజనేయులు, తిమ్మరాయుడు పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ రూరల్ మండలం సహాయ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ నాయకులు రామదాసు, ఈరన్న, రఘువీరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయంలో గణపతి పూజ

-కుందుర్పిలో గుమ్మటం వద్ద గణపతి హోమం
-నేడే విమాన గోపుర కలశం ప్రతిష్ఠ
-మహా అన్నసంతర్పణ కార్యక్రమం

**కుందుర్పి, మార్చి 24 మనంన్యూస్ :** కుందుర్పిలో స్థానిక గుమ్మటం శివాలయం వద్ద మంగళవారం వేద పండితుడు ఆలారి, నరేష్ మంత్రోచ్చరణ నడుమ గణపతి పూజా కార్యక్రమంను చేపట్టారు. తొలత ఉదయం 10 గంటలకు గంగ పూజా కార్యక్రమం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద కన్య పడచులచే ఘనంగా నిర్వహించారు. తద్వారా పేద పండితుడు నరేష్ నేతృత్వంలో మంత్రోచ్చారణ నడుమ తొలత చెన్నకేశవ స్వామి ఆలయంలో నిలువ ఉంచిన కలశమునకు విశేష పూజలు చేపట్టారు. అనంతరం కలశమును ట్రాక్టర్ వాహనం పైన అధిష్టింప చేసి పూలమాలవేసి రామస్వామి ఆలయం నుంచి హరిహరేశ్వర ఆలయం వరకు గ్రామ పురవీధుల గుండా పురాలు మెదుతో గ్రామోత్సవం చేపట్టారు. యువతి కన్నె పడుచులచే పూర్ణకుంభాలతో





ర్యాలీ ప్రదర్శన శివాలయం వరకు కొనసాగింది. తద్వారా స్వస్తి వాచనం, పంచగవ్యం, వృత్తికరణం, రక్షబంధనం, కలశ స్థాపన, జలాభివాసం, మహాస్మాపవనం, సాయంకాలం ,గణపతి హోమం ,వాస్తు హోమం, రచ్చుజ్ఞ హోమం, దాన్యాది వాసం, పుష్పాదివాసం, వస్త్రాధివాసం, సభ సయ్యాధివాసం, హోమము మహా మంగళారతులును నిర్వహించారు. 25న బుధవారం బ్రహ్మ ముహూర్తంలో 5-28 నిమిషాలకు విమాన గోపుర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసం, వృతాంగ హోమం ,బలిహరణం, పూర్ణహుతి, కుంభాభిషేకం, జ్వాలా దర్శనం, దాన దర్శనం, మహా అన్నదాన కార్యక్రమాలతో ఈ కార్యక్రమం ముగుస్తుంది. స్వామివారిని భక్తాదులు దర్శించి తమను చల్లగా దీవించాలని అనుగ్రహం పొందేలా మొక్కుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేటగాళ్ల ఉచ్చులో చిరుత పిల్లలు మృతి



**కళ్యాణదుర్గం మార్చి 24 మనం న్యూస్ :** మండల పరిధిలోనిచాపిరి గ్రామ శివారులోని చాపిరి గుట్ట సమీపంలో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. కుందేళ్ల వేట కోసం వేటగాళ్లు వేసిన ఉరుల్లో రెండు చిరుత పిల్లలు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒక చిరుత పిల్ల ఉచ్చులో నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయింది. మరో చిరుత పిల్లను తల్లి చిరుత ఎత్తుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే తీవ్ర ఎండలు, త్రాగునీటి కొరత కారణంగా ఈ ప్రాంతానికి వచ్చిన చిరుత పిల్లలు వేటగాళ్ల ఉచ్చులో పడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన చిరుత పిల్లకు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వేటగాళ్లు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారిని గుర్తించి పట్టుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. వేటగాళ్ల ఉచ్చులు... నిరపరాధ జంతువుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి.



# అర్హులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలి



**ఓడి చెరువు మార్చి 24 మనం న్యూస్:** మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ. సి.పి.ఐ. పిలుపు నిస్తూ ధర్నా నిర్వహించారు. పట్టణాల్లో రెండు సెంట్లు. గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని. ఇంటి నిర్మాణానికి. లక్షల ఆర్థిక సాయం చేయాలని. ఇడుక్కో ఇల్లు. లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని. కూటమి ప్రభుత్వం ఎన్నికల .వాగ్దానాలు అమలు చేయాలి. జీ.ఓ. ఎం. ఎస్. సడలించాలి. అర్హులైన వారికి రేషన్ కార్డు పెన్షన్ ఇవ్వాలి. పట్టణాల్లో గ్రామాల్లో దళితవాడల్లో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి. ఒడిసి మండల. కార్యదర్శి. మద్దే. చలపతి నాయుడు. సీనియర్ కామ్రేడ్స్. పూల శ్రీనివాసులు. సహాయ కార్యదర్శిలు. సుధాకర్. రవికుమార్. నాయుడు. మహిళా సమైక్య అధ్యక్షురాలు. రత్నబాయి. రామచంద్ర. దేవేంద్ర. నారాయణప్ప. రమణప్ప. గంగరాజు. కలిమిశెట్టి. అంజనప్ప. వెంకటరమణ. రమణమ్మ. సిద్ధమ్మ. లక్ష్మీదేవి. ఆదెమ్మ. దాని బాయ్ . రేణుక బాయ్. లక్ష్మీదేవి. అంజనమ్మ.. అమడుగురు.మండలం. నాయకులు. పకీరప్ప. జింక. రంగయ్య పాల్గొన్నారు.

# బాలికా శక్తి చైతన్య ప్రచార రథం

**పుట్టపర్తి మార్చి 24 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల సూచనలతో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో పుట్టపర్తి మండలం దిగువ చెర్లోపల్లి,గంగిరెడ్డిపల్లి లలో కమ్యూనిటీ లెవల్లో బాలల రక్షణ , మహిళల చట్టాల పైన ఏర్పాటు చేయబడిన బాలికా శక్తి ప్రచార రథం ద్వారా బాలికలకు బాల్య వివాహాల నిరోధక చట్టం , బాలల పైన లైంగిక దాడుల, గుడ్ టచ్ బ్యాట్ టచ్, అంశాల పైన ఎల్ఈడి వీడియో ద్వారా పిల్లలను అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత, డిసిపివో ఓ ఆర్ డబ్ల్యు మేఘన,పవన్,ఓ యస్ సి ప్యారా మెడికల్ రామా జ్యోతి, కేస్ వర్కర్ రమాదేవి, దిగువ చెర్లోపల్లి యమ్ పి స్కూల్ టీచర్, అంగన్వాడి కార్యకర్తలు ఛాయాదేవి, రమాదేవి ఆశావర్కర్, ప్రజలు విద్యార్థులు, పాల్గొన్నారు.



# ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సిఆర్ఏ ఇచ్చిన ప్రధాని మోదీ ,హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక కృతజ్ఞతలు

**ప్రత్యేక కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్‌కు ,టీడీపీ కేంద్రమంత్రులు, ఎంపీలకు, ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలకు అభినందనలు – ఆర్డిటి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు**

**– పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**పుట్టపర్తి మార్చి 24 మనం న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదలకు విద్య ,వైద్యం , భూగర్భ జలాల పెంపు,పేదల జీవనోపాదుల అభివృద్ధి కోసం అనేక సేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కే కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను పునర్ధరించినందుకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి,ప్రధాని మోడీ ,కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు ,వీటికి ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్డిటి కృషి ఫలించేలా అన్ని విధాలుగా అండగా నిలిచిన మనరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి నారా లోకేష్ కృషితో నిత్యం వీటి కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిన కేంద్ర టిడిపి మంత్రులు , ఎంపీలు ఉమ్మడి జిల్లాలకు చెందిన రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ ఇచ్చిందుకు మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మీడియా తో ప్రత్యేకంగా మాట్లాడారు . ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డీడీ సంస్థ లక్షలాదిమంది పేదలకు విద్యా, వైద్యం, భూగర్భ జలాల పెంపు, మహిళలకు జీవనోపాదుల అభివృద్ధి ,గృహా నిర్మాణం ,పేద క్రీడాకారులకు క్రీడల్లో ప్రోత్సాహంతో పాటు అనేక సేవా కార్యక్రమాలను ఇటు ఏపీతోపాటు తెలంగాణ రాష్ట్రాల్లో కొనసాగిస్తోందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయంలో నిలిచిపోయిన ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను పునర్ధరించేలా ఏనాడు కేంద్ర ప్రభుత్వంపై గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు పట్టించుకోలేదన్నారు. కనీసం అప్పటి వైసిపి ప్రభుత్వ హయాంలో ఈ ఆర్డిటి సంస్థ అభివృద్ధికి , ఎఫ్ సి ఆర్ ఎ పునర్ధరణ కోసం ఏ మాత్రం చొరవ చూపలేకపోయారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బాబుతోపాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలతో కూటమి పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు రాష్ట్ర ఎంపీలు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన టిడిపి మంత్రులు ,ఎమ్మెల్యేల ప్రత్యేక చొరవతో ఆర్డిటీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఏ వచ్చినందుకు ఆ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ మంచు ఫెర్రర్ ,సంస్థ సభ్యులు విశాల ఫెర్రర్ గారికి సంస్థ యాజమాన్యానికి ,ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపి ధన్యవాదాలు తెలిపారు.

# నేబర్‌హుడ్ వర్క్‌స్పేస్ సౌకర్యాల కల్పనకు దరఖాస్తులు ఆహ్వానం

**– జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్...**



**పుట్టపర్తి మార్చి 24 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నేబర్‌హుడ్ వర్క్‌స్పేస్ పాలసీ 2025–30లో భాగంగా సత్య సాయి జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఫ్రీలాన్సర్లు మరియు మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు చేరువలో కార్యాలయ వసతి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద తమ భవనాలను లేదా వర్క్‌స్పేస్‌లను లీజుకు ఇచ్చేందుకు ఆసక్తి గల డెవలపర్లు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.నివాస ప్రాంతాలకు సమీపంలోనే తక్కువ ధరలో నాణ్యమైన పని వాతావరణాన్ని కల్పించడం.ఆసక్తి గల వారు https://investandhra.ap.gov.in లేదా ఴఴఴ.ఖజ్ఞం.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.జిల్లాలోని భవన యజమానులు మరియు వర్క్‌స్పేస్ డెవలపర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# నిరుపేద బిడ్డకు అండగా నిలిచిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

**– చిన్నారిని ఆసుపత్రి తీసుకెళ్లేందుకు ఉచిత అంబులెన్సు ఏర్పాటు**





**కళ్యాణదుర్గం మార్చి 24 మనం న్యూస్:** మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచించారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆపదలో ఉన్న ఒక చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ఆ ట్రస్ట్ సభ్యులు చూపిన చొరవ స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం మామడూరు గ్రామానికి చెందిన నాగేశ్వరి అనే మహిళ 9 రోజుల క్రితం కళ్యాణదుర్గం ఆర్డిటి ఆసుపత్రిలో ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, ఆ చిన్నారి హృదయ సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతిలోని పద్మావతి చిల్డ్రన్ కేర్ సెంటర్‌కు తీసుకెళ్లాలని వైద్యులు సిఫారసు చేశారు. ?కానీ, ఆ నిరుపేద కుటుంబం వద్ద తిరుపతి వెళ్లడానికి చిల్లిగవ్వ కూడా లేని పరిస్థితి నెలకొంది. కన్నబిడ్డ ప్రాణాపాయంలో ఉండటం, చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఆ సమయంలో వారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను సంప్రదించగావారు వెంటనే స్పందించారు.

**తక్షణ సహాయం:** అంబులెన్స్ ఏర్పాటు ట్రస్ట్ సభ్యులు ఆలస్యం చేయకుండా చిన్నారిని తిరుపతి తీసుకెళ్లడానికి ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించారు. ఆర్థిక సాయంవిషయం తెలుసుకున్న పెట్రోల్ బంక్ యజమాని శ్రీ డి. లక్ష్మీనారాయణ తన వంతుగా తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం ను ఆ కుటుంబానికి అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. సకాలంలో స్పందించి తమ బిడ్డ ప్రాణాలను కాపాడేందుకు సహకరించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ కి సభ్యులు కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి హరీష్, కోశాధికారి అబ్దుల్ వాహబ్ సభ్యులు తిప్పేస్వామి, మహేష్, గోవిందప్ప లకు, లక్ష్మీనారాయణకి ఆ కుటుంబ సభ్యులు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి



**కుందుర్పి, మార్చి 24, మనంన్యూస్ :**సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు అర్హులైన పేదలందరికి ఇంటి స్థలంను గ్రామస్థాయిలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇవ్వాలని, అలాగే రూ 5,00,000లు ఐదు లక్షలతో వారికి ఇంటి నిర్మాణాన్ని చేయించాలిని కోరుతూ మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో అధికారికి దాసరి, ఓబళేషు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేదలకు భూమిలేని రైతులకు సాగు భూమి ఇచ్చి రైతులును అదుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ ఈసందర్భంగా తహశీల్దార్ ఓబళేషు మాట్లాడుతూ. ఈ విషయం తమ పరిధిలో లేనందున, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి నివేదిక చేరవేస్తానని తెలిపారు. దింతో వారు శాంతించి కార్యాలయం ముట్టడి నుంచి వెనుతిరిగినారు. కార్యక్రమంలో బసాపురం శాఖ కార్యదర్శి, మంజునాథ్ ,వడ్డేపాలెం శాఖ కార్యదర్శి, బి,మంజునాథ్, సీనియర్ నాయకులు, హరిదాసులు, రవి ,మండలి చెరువు డైరెక్టర్, ఎల్, హనుమంత రాయుడు, సుబ్రహ్మణ్యం ,రాధాకృష్ణ, శ్యామ్యూల్ విరుపాక్షి రాజకుమార్, యువరాజ్, వడ్డే పాలెం,సహాయ కార్యదర్శి, గోపాల్, తదితరులు కార్యక్రమానికి హాజరు అయ్యారు.

# హిందూపురం మున్సిపాలిటీ చైర్మన్‌గా ఒక్కసారి ఎన్నికైతే... రాజకీయ భవిష్యత్తు ఉండదా...?

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 24:** ఉమ్మడి జిల్లా హిందూపురం మున్సిపాలిటీ 1921 సంవత్సరంలో స్థాపించబడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో రాజకీయ మార్పులు, నాయకత్వ మార్పులతో ముందుకు సాగుతోంది. ఈ మున్సిపాలిటీకి ఇప్పటి వరకు మొత్తం 22 మంది చైర్మన్లు ఎన్నికయ్యారు. వీరిలో ఎక్కువ మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఉండడం విశేషం. 1987 నుండి 1992 వరకు తెలుగుదేశం పార్టీకి చెందిన బి.ఎస్. విద్యాసాగర్ చైర్మన్‌గా సేవలందించారు. ఆయన తర్వాత 2002 నుండి 2007 వరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన సుభాన్ సెట్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 2007 నుండి 2012 వరకు జేవీఎస్ అనిల్ కుమార్ బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం పార్టీకి చెందిన రావిళ్ళ లక్ష్మి చైర్మన్‌గా పనిచేశారు. 2021 నుండి 2024 వరకు




వైఎస్సార్‌సీపీ పార్టీకి చెందిన ఇంద్రజ చైర్మన్‌గా కొనసాగారు. అయితే, ఆమె తన పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆ తరువాత, 03-02-2025 నుండి తెలుగుదేశం



పార్టీకి చెందిన డి.ఈ. రమేష్ ప్రస్తుత చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ఇప్పటివరకు సేవలందించారు. ఇది వరకు జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే, తెలుగుదేశం పార్టీ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే చైర్మన్‌లుగా ఎన్నికవగా, వైఎస్సార్‌సీపీ నుంచి ఒక్కరే ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో హిందూపురం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బి.ఎస్. విద్యాసాగర్ మాట్లాడుతూ ఒక ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించారు. "హిందూపురం మున్సిపాలిటీ రాజకీయ వ్యవస్థలో ఒక ప్రత్యేకమైన సిస్టమ్ ఏర్పడింది. ఒకసారి చైర్మన్‌గా పనిచేసిన తర్వాత వారికి మళ్లీ రాజకీయ అవకాశాలు ఇవ్వడం జరగడం లేదు. ఇది ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదు. నిజంగా ఇది బాధాకరం," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఐదు సంవత్సరాల పాటు కుటుంబాన్ని కూడా దూరంగా పెట్టి ప్రజల కోసం పని చేస్తాం, పార్టీ కోసం కష్టపడతాం,కానీ ఆ తరువాత వారి సేవలను గుర్తించకపోవడం సరైనది కాదు, వారికి కూడా తగిన గుర్తింపు, అవకాశం ఇస్తే బాగుంటుంది," అని ఆశాభావం వ్యక్తం చేశారు.హిందూపురం మున్సిపాలిటీ రాజకీయ చరిత్ర చూస్తే, నాయకులు ఎంతో కష్టపడి పనిచేసినా, వారికి రెండోసారి అవకాశాలు ఇవ్వకపోవడం ఒక ప్రత్యేక ధోరణిగా కనిపిస్తోంది. ఈ విధానం మారుతుందా లేదా అన్నది భవిష్యత్తులో చూడాల్సిన విషయం.






## రైతు ముంగిట 'వేరుశెనగ' ప్రాసెసింగ్

**- పి.కొత్తపల్లిలో యూనిట్‌ను ప్రారంభించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**- 30 ఎఫ్‌పీఓల సహకారంతో వాసన్ సంస్థ అడుగులు.. సాగులో కొత్త వెలుగులు**

**నల్లచెరువు, మార్చి 24: మనం న్యూస్ :** రాయలసీమ రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా సాగులో నూతన ఆవిష్కరణలకు అడుగులు పడ్డాయి. మండల పరిధిలోని పి.కొత్తపల్లి పంచాయతీ వేదికగా వేరుశెనగ ప్రాసెసింగ్ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. వాసన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేరుశెనగ కాయల ప్రాసెసింగ్ యూనిట్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు.ఏపీ వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి మరింత శోభనిచ్చారు. రాయలసీమ వాసన్ సంస్థ ఇంచార్జ్ ఉత్తప్ప ఆధ్వర్యంలో ఈ యూనిట్ ఏర్పాటైంది. ఈ సందర్భంగా అధికారులు,వాసన్ సంస్థ సభ్యులు కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఉపయుక్తమయ్యే ఈ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం ఆనందదాయకమన్నారు. సుమారు 30 ఎఫ్‌పీఓల సహకారంతో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, సేంద్రియ




పద్ధతుల్లో పండించిన ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచించారు. మండలంలో బీడు భూములు పెరుగుతున్న నేపథ్యంలో వాసన్ సంస్థ ఆధ్వర్యంలో వాటర్ షేరింగ్‌పై రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. నీటి వనరులను పంచుకొని వినియోగించుకోవడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.రైతుల అభ్యున్నతికి సేంద్రియ వ్యవసాయం, వాటర్ షేరింగ్ వంటి అంశాలపై కృషి చేస్తున్న వాసన్ సంస్థను కలెక్టర్ అభినందించారు.అనంతరం మండలంలోని మద్దేపల్లి గ్రామంలో వాటర్ షేరింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ, తహసీల్దార్ రవి నాయక్, ఎంపీడీవో అశోక్ రెడ్డి, ఎంఈఓ తిరుపాల్ నాయక్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రియ, హెచ్ఓ లావణ్య రెడ్డి,వాసన్ సంస్థ మేనేజర్ సురేష్ , గ్రామ కార్యదర్శులు, విఆర్‌వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటికి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్: కూటమి ప్రభుత్వానికి వెంకట శివుడు యాదవ్ కృతజ్ఞతలు

**గుత్తి మర్చి 24 మనం న్యూస్ :** ఆర్డిటి సేవలను కొనసాగిస్తూ ఎఫ్ సి ఆర్ ఏ ను రెనివల్ చేసేలా నిరంతరం కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కు మంగళవారం రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ధన్యవాదములు తెలిపారు.గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణం వెంకట శివుడు యాదవ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాల వారికి ఆర్‌డిటి సేవలను కొనసాగిస్తూ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ అవ్వడం రాయలసీమ ప్రజలకు ఎంతో ఆనందకర విషయం అని తెలపడం జరిగింది. రాయలసీమ ప్రజల అభివృద్ధికి అంకితభావంతో సేవలు అందిస్తున్న ఆర్ డి టి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ మంజూరు చేయడం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వ విజయానికి నిదర్శనం. ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు వారికి ప్రత్యేక అభినందలు తెలియ చేశారు.దశాబ్దాలుగా పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, వికలాంగుల సహాయం, మహిళల సాధికారత కోసం పనిచేస్తున్న ఆర్డిటి సేవలు నిలిచిపోకుండా కొనసాగేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారింది.మంత్రివర్యులు నారా లోకేష్ ప్రత్యేక చోరువతో నిరంతరం కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ, ఇలాంటి సేవా సంస్థలకు అండగా నిలుస్తోందని కేంద్ర హోంశాఖ అమిత్ షా తో చర్చించడం జరిగింది. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ ద్వారా విదేశీ



పెట్టుబడులు ద్వారా నిధులు సమకూర్చడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎంత వేగవంతం చేయడానికి చేసిందని తెలపడం జరిగింది తెలపడం జరిగింది.ఇది కేవలం ఒక రీన్యువల్ కాదు... రాయలసీమ ప్రజల భవిష్యత్తుకు ఇచ్చిన భరోసా అని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రతి సంస్థకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరోసారి నిరూపించింది.యువగళం పాదయాత్రలో భాగంగా అనంతపురం జిల్లా పర్యటనలో ఇచ్చిన మాట ప్రకారం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయడం జరిగింది..గత ప్రభుత్వంలో ఆర్ డి టి సేవలు ఆగిపోతే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఏ మాత్రం కూడా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపలేదు కానీ ఇప్పుడు కొందరు వైసిపి నాయకులు మేమే ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కు కారణం అని చెప్పడం సిగ్గుచేటు. అని తెలపడం జరిగింది. ఆర్ డి టి చొరవతో పేదల బడుగు బలహీన వర్గాల వారికి ఇల్లులు , హాస్పిటల్ నందు ప్రత్యేకమైన సదుపాయాలు కల్పిస్తూ అనేక రోగులకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుంది అని తెలపడం జరిగింది.

## జనజాగృతి సంస్థ ఆధ్వర్యంలో ఫీల్డ్ డే కార్యక్రమం

**-పాల్గొన్న మండల వ్యవసాయ అధికారులు**



**తనకల్లు , మార్చి 24 మనంన్యూస్ :** మండలంలోని జనజాగృతి సంస్థ ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న రాయలసీమ వాటర్ ఇనిషియేటివ్ ప్రాజెక్ట్ లో భాగంగా మంగళవారం తవలం పంచాయతీలోని మార్పురివాండ్ల పల్లి గ్రామంలో ఫీల్డ్ డే నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న తహసీల్దార్ క్రాంతికుమార్, ఎంపిడిఓ రామనాయక్, ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియమ్మ, అగ్రికల్చర్ ఆఫీసర్ భారతి, పశుసంవర్ధ శాఖ నుండి చిట్టెమ్మ, పార్టనర్ స్వచ్ఛంద సంస్థలు ఫౌండేషన్ ఫర్ ఎకాలజీ నుండి ధనశేఖర్ ,టింబక్టు కలెక్టివ్ నుండి శ్రీకాంత్.సన్నాపయ్య, రవి, సి ఎస్ ఏ ప్రతినిధి జనార్దన్ , నెటసెర్ప్ నుండి శంకర్, ప్రకృతి వ్యవసాయ ఫార్మ్ నుండి .వెంకటేష్ , 19గ్రామాల నుండి 70మంది రైతులు, జనజాగృతి సంస్థ సిబ్బంది హాజరయ్యారు.

## కార్యాలయాల్లో చలివేంద్రాలు ప్రారంభం



**కుందుర్పి, మార్చి 24 మనంన్యూస్ :** కుందుర్పిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలోను అధికారులు ఆధ్వర్యంలో చలివేంద్రాలును తహశీల్దార్ ఓబళేషు,యంపిడిఓ కార్యాలయంలో లక్ష్మీ శంకర్ చేతుల మీదుగా మంగళవారం రిబ్బన్ కట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వేసవికాలం దృష్ట్యా మండల ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయం, వెలుగు కార్యాలయం,లుకు వచ్చేవారున్నారు. నీటి దాహంతో ప్రజలు రైతులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే చలివేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. నానాటికి ఎండలు ఉష్ణోగ్రత అధికం కావడంతో కార్యాలయం వద్ద నీరు లేకపోవడంతో గుర్తించామన్నారు . తద్వారా రెండు మూడు మట్టికుండలను పెట్టి అందులో మంచి నీరు పోసి చల్లని చలివేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ చలవేంద్రాలను మండల ప్రజలు , రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. చలివేంద్రంలో చల్లని నీరు సేదతీరిన వారు అమ్మాయ అధికారులు ఓక గొప్ప మంచి పని చేశారని పౌరులు స్మరించుకున్నాడు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాల వద్దకు వచ్చే ప్రజలు చల్లని తాగునీరు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం పట్ల అధికారులను హర్షించి అభినందించారు. ఈ కార్యాలయంలో ఆ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అధికారుల సర్వే

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 24:** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా రవాణా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించే నేపథ్యంలో సోమవారం, మంగళవారం సర్వే నిర్వహించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ,ప్రమాదాలు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి,ఎక్కడెక్కడ కూడా ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్న దానిపై ఇరు శాఖల అధికారులు సర్వే నిర్వహించారు. 19 ప్రదేశాల్లో ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో హంప్స్ ఏర్పాటు చేయడం నివారణకు మరిన్ని చర్యలు తీసుకోవడంపై చర్చించారు.సర్వేలో జిల్లా రవాణాశాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, డి.ఎస్.పి కెవి మహేష్, ఎంవి ఐ ఉదయ్ కుమార్, సిఐ కె.జనార్ధన్, ఎస్సై మునీర్ అహ్మద్ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

